తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 307 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం ఫిబ్రవరి 14, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## సాంకేతికరంగంలో సత్తాచాటాలి

● మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించడం గర్వంగా ఉంది ● మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని అవకాశాలు : సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, 13 (తెలుగు వెలుగు):** యువత సాంకేతి క రంగంలో తమ సత్తాను చాటా లని, అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసు కోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మైక్రోసాఫ్ట్ విస్త రణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించ నున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజర య్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లా డుతూ... హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం వివరాలు 2లో

## పార్లమెంట్ ముందుకు కొత్త ఐటి చట్టం

● నిరసనల మధ్యే ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్
● విపక్షాల వాకౌట్...లోక్‌సభ మార్చి 10కి వాయిదా





## అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

● రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా తదితరుల స్వాగతం
● ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్‌తో చర్చలు
● ఎలన్‌మస్క్‌తోనూ చర్చించే ఛాన్స్
● చారిత్రక బ్లెయిర్ హౌజ్‌లో మోడీకి బస

**వాషింగ్టన్,ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** అమెరికాలో రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాషింగ్టన్‌కు చేరుకున్నారు. అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, ఇతర అధికారులు ప్రధాని మోదీని విమానాశ్రయంలో స్వాగతించారు. ప్రధానమంత్రి వివరాలు 2లో

## స్వరాష్ట్రంలో రైతులకు వేధింపులు

☛ లోన్ కట్టకపోతే గేటును ఎత్తుకెళ్తారా..?
☛ రుణమాఫీ చేయని సీఎంను మరీ ఏం చేస్తారు..?
☛ ఎక్స్‌వేదికగా బ్యాంకు సిబ్బందిపై తీరుపై కేటీఆర్ మండిపాటు



**హైదరాబాద్, 13 (తెలుగు వెలుగు):** రైతులపై బ్యాంకు సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని, కొన్ని సంఘటనలు చూస్తే మనసు చలిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా మండి పడ్డారు. స్వరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని..కష్టాల్లో ఉన్న పాడి రైతు లోన్ కట్టలేదని.. ఏకంగా ఆ ఇంటికి ఉన్న గేటును బ్యాంక్ సిబ్బంది ఎత్తుకెళ్లారని.. మరి రైతులం దరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని.. మాటతప్పిన ముఖ్యమంత్రిపై చర్య తీసుకునే ధైర్యముందా అని ప్రశ్నించారు. రుణం తీరలేదని రైతుపై చూపిన ప్రతాపాన్ని.. రుణమాఫీ చేయని సీఎం రేవంత్ రెడ్డిపై చూపించగలరా.. అని అన్నారు. పేద రైతు కు ఒక న్యాయం.. పదవిలో ఉన్న వారికి మరో న్యాయమా.. అని ప్రశ్నిం చారు. కాంగ్రెస్ నేతలు గుర్తు వివరాలు 2లో

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన



### - కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** బీజేపీ పాలిత రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. సీఎం బీరేన్ సింగ్ రాజీనామా చెయ్యడంతో రాష్ట్రపతి పాలన దిశగా కేంద్రం నిర్ణయం తీసుకుంది. మైతేయి, కుకీ తెగల మధ్య జరుగుతున్న ఘర్షణల కారణంగా మణిపూర్ అట్టుడు కుతోంది. ఈ క్రమంలో సీఎం రాజీనామా చేశారు. మణిపూర్ అల్లర్ల సందర్భంగా సీఎం బీరేన్ సింగ్ ఒక వర్గానికి కొమ్ము కాస్తున్నారని, ఒక వర్గాన్ని కావాలనే రెచ్చగొట్టి అల్లర్లకు మద్ధతు ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో సొంత పార్టీ నేతలే ఆయనపై విమర్శలకు దిగారు. అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తే విశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉండటం.. సొంత పార్టీ నేతలు విప్ ధిక్కరించి వ్యతిరేకంగా ఓటు వేసే పరిస్థితులు వివరాలు 2లో

## బిఆర్‌ఎస్ పాలనలో యువతను మత్తులో ముంచారు

☛ క్యాసినో జూదానికి కేంద్రంగా చేశారు
☛ కెటిఆర్, సంతోష్ కనుసన్నల్లో ఫామ్‌హౌజ్ దందాలు
☛ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపణలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌజ్ కోళ్ళపందాల ఘటన దుమారం రేగుతోంది. బీఆర్ఎస్ హయాంలో కేటీఆర్, సంతోష్ కనుసన్న ల్లోనే పోచంపల్లి ఫాంహౌజ్ దందా నడిచిందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపిం చారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో యువతను మత్తు లో ముంచారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని క్యాసినో హబ్ గా కేటీఆర్ మార్చారని విమర్శించారు. బీఆర్ ఎస్ హయాంలో రాష్ట్రంలో రాక్షసపాలన సాగింది. వివరాలు 2లో

## ముగిసిన ఎంఎల్‌సి నామినేషన్ల ఉపసంహరణ





## మాలలతో మాదిగలే తట్టుకోలేదు...

☛ మహార్, నేతకాని కులస్థులు ఎలా తట్టుకుంటారు..?
☛ రిజర్వేషన్ ఫలాలు అందరికీ దక్కాలి
☛ మహార్, నేతకాని కులాలకు న్యాయం జరిగేలా చూస్తా : మందకృష్ణ మాదిగ

## కులగణనలో ఆదర్శంగా నిలిచిన తెలంగాణ

☛ సర్వేలో పాల్గొనని వారికోసం మరో ఛాన్స్
☛ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**కరీంనగర్,ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే రాష్ట్రాలన్ని ంటికీ మార్గదర్శకంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొంత మంది సర్వేలో పాల్గొనకుండా తమ సమాచారాన్ని ఇవ్వక పోవడంతో ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగి ంచినట్లు చెప్పారు. భారాస నేతలు చెబుతున్నట్లు ఇది రీసర్వే కాదని పొన్నం స్పష్టం చేశారు. సర్వేలో పాల్గొనని భారాస నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా స్వామ్యం మీద విశ్వాసం ఉంటే భారాస అగ్ర నేతలు సర్వేలో పాల్గొని తమ చిత్తశుద్ధి నిరూపిం చుకోవాలన్నారు. కరీం నగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. 'భాజపా వ్యాపారులస్తుల అనుకూల పార్టీ. కులగణన, బీసీ, ఎస్సీ వర్గీకరణ ఆ పార్టీకి ఇష్టం లేదు. ప్రజల అకాంక్షలకి అనుగుణంగా తెలంగాణలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలి. సర్వే పూర్త[illegible]తే వివరాలు 2లో

## సాంకేతిక రంగంలో సత్తాచాటాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఉద్ఘాటించారు. ఈ భాగస్వామ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ పెట్టుబడి తమ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంతోపాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్‌వర్క్ యాక్సెస్‌ను చేస్తుందని అన్నారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నందున.. పార్టీ అధిష్టానం సీఎం బీరేన్ సింగ్ తో రాజీనామా చేయించింది. మణిపూర్ లో మే 2023 నుంచి అల్లర్లు జరుగుతున్నాయి. వందల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. అల్లర్లను నివారించడంలో విఫలమయ్యారనే విమర్శల నడుమ.. ఆదివారం (ఫిబ్రవరి 9 సీఎం రాజీనామా చేశారు. దీంతో తాజాగా రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. మే 2023 నుంచి మణిపూర్?లో తీవ్రమైన హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. నవంబర్ 7న జిరిబామ్‌లోని జైరాన్ గ్రామంలో హ్మార్ తెగకు చెందిన ఒక మహిళ, ముగ్గురు పిల్లలను మైతేయి మిలిటెంట్లు హత్య చేయడంతో మణిపూర్?లో మరోసారి అల్లర్లు తీవ్రరూపం దాల్చాయి. దీనికి ప్రతీకారంగా నవంబర్ 11న మైతేయి వర్గంపై కుకీ తీవ్రవాదులు ఎటాక్ చేశారు. అప్పట్నుంచి మణిపూర్ రావణకాష్టంలా మండుతూనే ఉంది. ప్రభుత్వం అల్లర్లను అదుపు చేయడంలో విఫలమైందని సొంత పార్టీ నేతలే తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో సీఎం బీరేన్ సింగ్ రాజీనామా చేయగా.. ఆ తర్వాత రాష్ట్రపతి పాలన విధిస్తూ తాజాగా కేంద్రం నిర్ణయం తీసుకుంది.

## కులగణనలో ఆదర్శంగా నిలిచిన తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

సంస్థల ఎన్నికలు జరుగుతాయి. సామాజిక మార్పు కలిగించే నిర్ణయం ఇది. రాజకీయ విమర్శల కొసమే భాజపా నేతలు బీసీలు, ముస్లింలపై విమర్శలు చేస్తున్నారు. ముస్లిం కమ్యూనిటీ లోని పేద ముస్లింలు బీసీలోనే కొనసాగుతున్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తాం. బలహీన వర్గాలపై చిత్తశుద్ధి ఉంటే శాసనసభలో బిల్లును అడ్డుకొవద్దు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## చిలుకూరు పూజారిపై దాడికేసు

### - పోలీసుల అదుపులో మరో ఏడుగురు

**రంగారెడ్డి, 13 (తెలుగు వెలుగు):** మొయినాబాద్ చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి కేసులో మరో ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు తూర్పు గోదావరి, భద్రాచలం జిల్లాలకు చెందిన వ్యక్తులుగా గుర్తించారు. దాడి జరిగిన తర్వాత పరారీలో ఉన్న నిందితులలో గురువారం ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. గత శుక్రవారం రాఘవరెడ్డి 20మంది అనుచరులతో కలిసి రంగరాజన్ ఇంటికి వెళ్లి దాడి చేసిన విషయం తెలిసిందే. దాడి జరిగిన తర్వాత ప్రధాన నిందితుడు రాఘవరెడ్డితో పాటు మరికొంత మందిని అరెస్టు చేశారు. దీంతో మిగతా నిందితులు అప్పటి నుంచి పరారీలో ఉన్నారు. నిందితుల కోసం ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు పోలీసులు. రామ రాజ్య స్థాపనకు మద్ధతు ఇవ్వాలని రాఘవరెడ్డి 20 మంది అనుచరులతో అర్చకులు రంగరాజన్ పై దాడి చేశారు. అడ్డొచ్చిన ఆయన కుమారుడిపై కూడా దాడి చేశారు రాఘవరెడ్డి బ్యాచ్. దీనిపై బాలాజీ ఆలయ మేనేజింగ్ కమిటీ ఛైర్మన్ ఎంవీ సౌందర్ రాజన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి కీలక నిందితులను అరెస్టు చేశారు. మిగత నిందితుల కోసం గాలిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**కామారెడ్డి,ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు కామారెడ్డి ఎఎస్పీ చైతన్యరెడ్డి పేర్కొన్నారు. దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగిన ఏరియాలను ఎస్పీ పరిశీలించారు. గతేడాది కాలంగా ఎక్కువగా యాక్సిడెంట్లు జరిగిన ప్రాంతాలను హాట్ స్పాట్‌లుగా గుర్తించి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్యాసంపల్లి, టెకిర్యాల్ శివార్లను ఆమె పరిశీలించారు. స్పీడ్ బేకర్లు ఏర్పాటు చేయడం,హెచ్చరిక బోర్డుల ఏర్పాటు అంశాలపై సూచనలు చేశారు. రూరల్ సీఐ రామన్ దేవునిపల్లి ఎస్సై రాజు ఉన్నారు.

## అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన కోసం గురువారం అమెరికాకు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేరకు ఆయన అమెరికా పర్యటన చేపట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి, భారతదేశం-యుఎస్ఎ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించడానికి ఎదురుచూస్తున్నాను. మన దేశాలు, మన ప్రజల ప్రయోజనం కోసం మెరుగైన భవిష్యత్తు కోసం కలిసి పనిచేస్తూనే ఉంటాయి' అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం తెల్లవారు జామున అమెరికాకు చేరుకున్నారు. ఫ్రాన్స్‌లో తన రెండు రోజుల పర్యటనను ముగించిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి. వారు ప్రతినిధి స్థాయి ఫార్మాట్లలో ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. గురువారం వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగే సమావేశానికి ముందు మోడీ అదనపు సుంకాల కోతలకు సిద్ధమవుతున్నారు. ఇది భారతదేశానికి అమెరికన్ ఎగుమతులను పెంచవచ్చు.అధ్యక్షుడు ట్రంప్, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మోడీకి భారత సంతతి వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన అతిథి గృహంలో బస చేస్తున్నారు. 1651 పెన్సిల్వేనియా అవెన్యూలోని బ్లెయిర్ హౌస్ ఆయనకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ భవనం శ్వేత సౌధానికి ఎదురుగా ఉండటం దీని విశేషం. అమెరికాలో పర్యటించే అత్యంత ప్రత్యేకమైన అతిథులకు ఇక్కడ బస ఏర్పాటు చేస్తారు. గతంలో చాలా మంది దేశాధ్యక్షులు, రాజకుటుంబ సభ్యులకు దీనిని విడిదిగా వాడారు. దౌత్యపరంగా ప్రాధాన్యమున్న భవనంగా దీనిని భావిస్తారు. ఇది కేవలం విలాసవంతమైన గెస్ట్‌హౌస్ మాత్రమే కాదు. అమెరికా ఆతిథ్యానికి చిహ్నంగా నిలిచింది. దాదాపు 70 వేల చదరపుటడుగుల్లో నాలుగు భవనాలు అనుసంధానమై ఉండటం దీని ప్రత్యేకత. ఇక్కడ మొత్తం 119 గదులు ఉన్నాయి. వీటిలో 14 బెడ్రూమ్‌లు, 35 బాత్ రూమ్‌లు, మూడు డైనింగ్ గదులున్నాయి. అత్యాధునిక బ్యూటీ సెలూన్ కూడా దీనిలో ఉంది. ఇక్కడి వచ్చిన అతిథులకు ఫైవ్‌స్టార్ ఆతిథ్యం ఇస్తారు. అమెరికా చరిత్రను తెలిపే పురాతన వస్తువులు, ఆర్ట్స్‌తో దీనిని అలంకరించారు. 1824లో ఈ భవనాలను నిర్మించారు. ప్రెస్టోన్ ఫ్రాన్సిస్ బ్లెయిర్ 1837లో కొనుగోలు చేశారు. ఆయన పేరును దీనికి పెట్టారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత శ్వేతసౌధానికి అతిథుల తాకిడి గణనీయంగా పెరిగింది. చాలా దేశాధినేతలు, సైన్యాధినేతలు అక్కడే బస చేసేవారు. ఆ తర్వాత 1942లో అమెరికా ప్రభుత్వం ఈ హౌస్‌ను అద్దెకు తీసుకొంది. ఆ ఏడాది చివరి నాటికి 1.56లక్షల డాలర్లకు కొనుగోలు చేసింది. అమెరికా పర్యటనలో భాగంగా మోదీ ఆ దేశ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బర్డ్‌తో భేటీ అయ్యారు. వీరిద్దరూ పలు అంశాలపై చర్చించారు. డీఎన్ఐగా ఆమె నేడు పదవీ బాధ్యతలు చేపట్టడం విశేషం.

## స్వరాష్ట్రంలో రైతులకు వేధింపులు

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకోవాలని, రైతులు అంతా గమనిస్తున్నారని.. ఇలాంటి ఘోరాలను చూస్తూ ఊరుకోరని.. కాంగ్రెస్ నేతల్ని ఇంటి గేటు కూడా తొక్కనియ్యరని కేటీ ఆర్ వ్యాఖ్యానించారు. కాగా బ్యాంకులో తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని బ్యాంకు అధి కారులు ఇంటి గేట్లు ఎత్తుకెళ్లిన ఘటన జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామం లో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏడునూతులలో తండా మంజుల, మద్దెబోయిన ప్రేమలతలకు పాడిగేదెల కోసం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉన్న డీసీసీబీ రూ.8.72 లక్షల రుణం 2021 అక్టోబరులో ఇచ్చింది. ఒక్కో గ్రూపునకు ఐదుగురు చొప్పున రెండు గ్రూపుల్లో మొత్తం 10మంది తలా ఒక పాడిగేదె కొన్నారు. కొంత అప్పు కట్టినా రెండు గ్రూపులు కలిపి మొత్తం రూ.7 లక్షల బాకీ చెల్లించలేదు. వాస్తవానికి 2023లోనే ఈ రుణ వాయిదాలు పూర్తి కావాల్సి ఉంది. దీంతో బ్యాంకు అధికారులు లబ్ధిదారులకు 2023 అక్టోబరులో లీగల్ నోటీసులు పంపారు. ఎలాంటి స్పందన లేకపోవడంతో బుధవారం లబ్ధిదారుల ఇంటికి బ్యాంకు సిబ్బంది లీగల్ నోటీసులు ఇవ్వడానికి వెళ్లారు. గట్టిగా అడగడంతో రూ.3 లక్షలు చెల్లించారు. అయితే రెండు రోజుల్లో మొత్తం చెల్లిస్తామన్నా వినకుండా బ్యాంకు సిబ్బంది తమ ఇంటి గేట్లు తీసుకెళ్లారని మద్దెబోయిన ప్రేమలత ఆరోపించారు. అయితే వారే తమ గేట్లు తీసుకెళ్లమన్నారని డీసీసీబీ కొడకండ్ల బ్రాంచ్ మేనేజర్ కళ్యాణి తెలిపారు.

## బిఆర్ఎస్ పాలనలో యువతను మత్తులో ముంచారు

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ డ్రగ్స్ తో తెలంగాణను నాశనం చేశారు.. బినామీలకు క్యాసినో, కోళ్ల పందాలు అప్పగించారని అన్నారు. కేటీఆర్, సంతోష్ కుమార్ లకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి భాగస్వాములుగా ఉన్నారని చెప్పారు. బీఆర్ ఎస్ హయాంలో సన్ బర్న్ పార్టీలో పేరుతో హైదరాబాద్ లో పాశ్చాత్య సంస్కృతిని తీసుకొచ్చిన చరిత్ర బీఆర్ ఎస్ నేతలదని విమర్శించారు. జన్వాడ ఫాం హౌజ్ కేసులో డ్రగ్స్ ఇచ్చిన కేసులో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి లిందని అనుమానాలు వ్యక్తం చేశారు. అన్నారు. ఫాంహౌజ్ లలో క్యాసినో, పేకాట, కోళ్ల పందేలు ఆడి స్తూ తెలంగాణ సమాజాన్ని జూదం వైపు మళ్లిస్తున్నారని అన్నారు. కేటార్ అండతోనే ఇలాంటి పనులు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ లో జరిగే అన్ని రకాల జూదాలకు కేటిఆరే నాయకుడు. బీఆర్ ఎష్ నేతలు ఏదో అవినీతిలో భాగస్వాములే అన్నారు. అందరిపైనా విచారణ జరిపి తెలంగాణ యువతను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

## పోచంపల్లికి శ్రీనివాస్‌రెడ్డికి నోటీసులు

### ● నాలుగు రోజుల్లో తమ ముందు హాజరుకావాలని వెల్లడి



**హైదరాబాద్,ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** కోడిపందేల కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి మొయినాబాద్ పోలీసులు గురువారం నోటీసులు ఇచ్చారు. కోడి పందాలు జరిగిన ల్యాండ్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందినదిగా పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. మొయినాబాద్ తోల్కట్ట గ్రామం సర్వే నెంబర్ 165/ఏలో ఈ ఫార్మ్‌హౌస్ ఉందని పోలీసులు తెలిపారు. నాలుగు రోజుల్లో ఆధారాలతో తమ ముందు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరు కావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ కేసులో పోచంపల్లిని నిందితుడిగా మొయినాబాద్ పోలీసులు చేర్చారు. సెక్షన్ 3 అండ్ 4 గేమింగ్ యాక్ట్ కింద్ కేసు నమోదు చేశారు. సెక్షన్ 11 యానిమల్ యాక్ట్ కింద మరో కేసు నమోదు చేశారు. ఫార్మ్ హౌస్‌లో బెట్టింగ్స్ చేస్తూ పందాలు ఆడిస్తున్నట్లు మొయినాబాద్ పోలీసులు గుర్తించారు. శ్రీనివాస్ రెడ్డి ఫార్మ్‌హౌస్‌ను సబ్ లీజుకు భూపతి రాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ తీసుకున్నారు. ఫార్మ్‌హౌస్‌లో భారీ సెటప్‌తో కోడి పందాలను గబ్బర్ నిర్వహించాడు. అయితే కోడిపందాలకు సంబంధించి మరి కొంతమందిని విచారించే అవకాశాలు ఉన్నాయి. కాగా.. మూడు రోజుల క్రితం నగర శివారులో భారీ క్యాసినోను పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన కలకలం రేపింది. మొయినాబాద్‌లోని ఫామ్ హౌస్‌పై దాడి చేసిన రాజేంద్రనగర్ పోలీసులు.. కోళ్ల పందాలతోపాటు క్యాసినో నిర్వహిస్తున్న ముఠా గుట్టు రట్టు చేశారు. ఈ ఘటనలో 64 మందిని అరెస్టు చేశారు. రూ. 30 లక్షల నగదుతోపాటు 55 కార్లు, 86 కోళ్లు స్వాధీనం పరుచుకున్నారు. పెద్ద మొత్తంలో బెట్టింగ్ కాయిన్స్ కూడా సీజ్ చేశారు. పట్టుబడినవారిలో ఏపీ, తెలంగాణకు చెందినవారు ఉన్నట్లు సమాచారం. నగరానికి చెందిన పలువురు ప్రముఖులు కలిసి క్యాసినో, కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

## హైదరాబాద్‌లో గూగుల్ ఎఐ సెంటర్ ఏర్పాటు

### ● సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ

**హైదరాబాద్,ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** హైదరాబాద్‌లో గూగుల్ ఎఐ సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు సిఎం రేవంత్ సమక్షంలో ప్రభుత్వంతో గూగుల్ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకుంది. టి హబ్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్, ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాఉబ, సెక్రటరీ జయేశ్ రంజన్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు. కృత్రిమ మేధతో పాటు అంకుర పరిశ్రమలకు గూగుల్ తోడ్పాటును అందించనుంది. వ్యవసాయం, విద్య,రవాణారంగం, డిజిటల్ రంగంలో గూగుల్ సహకారం అందిస్తుందని ఆ సంస్థ ప్రతినధులు ప్రకటించారు.




## పార్లమెంట్ ముందుకు కొత్త ఐటి చట్టం

### ● నిరసలన మధ్యే ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

### ● విపక్షాల వాకౌట్...లోక్‌సభ మార్చి 10కి వాయిదా



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** ప్రస్తుతం అమలులో ఉన్న దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురానుంది. దీనిలో భాగంగా ఆదాయపు పన్ను (ఐటీ) నూతన బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చింది. విపక్షాల నిరసనల మధ్యే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో ప్రకటించిన మేరకు బిల్లును తీసుకుని వచ్చారు. అయితే విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. బిల్లుకు నిరసనగా వాకౌట్ చేయడం గమనార్హం. అనంతరం కాసేపటికే లోక్‌సభ మార్చి 10కి వాయిదా పడింది. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు ఇప్పుడు బిల్లును రూపొందించారు. ఈ చట్టాన్ని సమీక్షించడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఒక అంతర్గత కమిటీని ఏర్పాటు చేసింది. చట్ట సమీక్షకు 22 ప్రత్యేక సబ్ కమిటీలనూ ఏర్పాటు చేశారు. మొత్తం మీద కొత్త చట్టం సమీక్ష నిమిత్తం 6500 సలహాలను ఆదాయ పన్ను విభాగం అందుకుంది. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, కొత్త బిల్లు తీసుకొచ్చారు. మొన్నటి బడ్జెట్‌లో కూడా ఆదాయపు పన్న విషయంలో సరళీకరణ చేపట్టామని అన్నారు. అందుకు అనుగుణంగా కొట్ట ఐటి చట్టానికి ఇటీవలే కేబినేట్ ఆమోదించింది. దానికి చట్టబద్దత కల్పించేందుకు పార్లమెంటు ముందుకు తీసుకుని వచ్చారు.

## ముగిసిన ఎంఎల్‌సి నామినేషన్ల ఉపసంహరణ



**హైదరాబాద్,ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** రాష్ట్రంలో రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి స్థానాల ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం(ఫిబ్రవరి 13) ముగిసింది. మెదక్ -నిజామాబాద్ - ఆదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానానికి నామినేషన్లు దాఖలు చేసిన వారిలో 15 మంది ఉపసంహరించుకోగా, 56 మంది బరిలో నిలిచారురు. అలాగే మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ -కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఒకరు నామినేషన్‌ను ఉపసంహరించుకోగా, 15 మంది పోటీలో ఉన్నారు.దాంతోపాటు వరంగల్ -ఖమ్మం -నల్లగొండ ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానానికి ముగ్గురు నామినేషన్లు ఉపసంహరించుకోగా, 19 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఈ మూడు ఎంఎల్‌సి స్థానాలకు ఈ నెల 3న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా, ఈనెల 10వ తేదీతో నామినేషన్ల దాఖలుకు గడువు ముగిసింది.నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారంతో వరకు గడువు ఉంది. ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు.

## మాలలతో మాదిగలే తట్టుకోలేదు...

### ● మహార్, నేతకాని కులస్థులు ఎలా తట్టుకుంటారు..?

### ● రిజర్వేషన్ ఫలాలు అందరికీ దక్కాలి

### ● మహార్, నేతకాని కులాలకు న్యాయం జరిగేలా చూస్తా : మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్,ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మాదిగ సామాజిక వర్గమే మాలలతో తట్టుకోలేకపోయిందని, వర్గీకరణ గ్రూపు-3లో ఉన్న మహార్, నేతకాని కులస్థులు ఎలా తట్టుకుంటారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణమాదిగ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ వర్గీకరణ సరైందని, రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలని చెప్పారన్నారు. జాతీయ మహార్ నేతకాని ఐక్య వేదిక ఆధ్వర్యంలో వేదిక నాయకులు నారాయణ దుర్గే మహార్ అధ్యక్షతన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మహార్, నేతకానిలకు ప్రత్యేక గ్రూపు ఏర్పాటు చేసి రిజర్వేషన్ కేటాయించాలనే అంశంపై ఏర్పాటు చేసిన సమావేశంలో మందకృష్ణ మాదిగ, పెద్దపల్లి మాజీ ఎంపీ డాక్టర్ బోర్లకుంట వెంకటేష్ నేత ముఖ్య అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. మహార్, నేతకాని కులాలకు అన్యాయం జరగకుండా చూస్తానన్నారు. దళితుల జీవితాలను బాగు చేసిన అంబేద్కర్ మహార్ జాతికి చెందిన వారేనన్నారు. దళితులలో 59 కులాలకు దక్కాల్సిన వాటాను ఒక్క మాల కులమే ఇప్పటి వరకు అనుభవించిందని ఆరోపించారు. సర్టిఫికెట్‌ల కోసం మహార్, నేతకానిలు తమ అస్థిత్వం కోల్పోవద్దని, తహసీల్దార్‌ల ద్వారా కుల సర్టిఫికెట్ సాధించుకోవాలని సూచించారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం, 14 ఫిబ్రవరి 2025



## శబరిమలై బయలుదేరిన అయ్యప్ప స్వాములు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** బుధవారం నాడు అయ్యప్ప మందిరంలో సదాశివపేట మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజు పాటిల్ తనయుడు సాయి తేజ స్వామికి మండలం దీక్ష ముగియడంతో అయ్యప్ప మందిరంలో పూజలు నిర్వహించి, గురు స్వామి సుధాకర్ స్వామి ఇరుముడికి పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్రగా దుర్గా మందిరం వరకు చేరుకొని దుర్గా మందిరంలో పూజలు నిర్వహించి శబరిమలైకి అయ్యప్ప స్వాములు బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గందిగే రాజు, రేజింతల్ సత్యనారాయణ, అభిలాష్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొసిడింగ్ ఆఫీసర్లకు శిక్షణ





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** రెండవ ఆర్డినరీ గ్రామపంచాయతీ ఎన్నికల శిక్షణ కార్యక్రమం సదాశివపేట మండలంలోని మద్దికుంట గ్రామం శివారులో ఓ ఫంక్షన్ హాల్ లో ఎంపీడీవో లక్ష్మి అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో లక్ష్మి మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా విధులు నిర్వహించి, విధులలో అల సత్వం ప్రదర్శించకుండా, సమయ స్ఫూర్తితో వ్యవహరించి, ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంతోష్ కుమార్, ఎంఈఓ శంకర్, ఎమ్ ఎన్ ఓ సుధాకర్, మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్ జోషి, కిష్టయ్య, సాయిబాబా, సదాశివపేట మండలంలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ యూత్ వారిచే విద్యార్థులకు ప్లేట్స్ గ్లాస్‌లో వితరణ

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ ఫిబ్రవరి23:** రాయికల్ మండలంలోని రాజనగర్ గ్రామానికి చెందిన లయన్స్ యూత్ సభ్యులు ఎంపీపీస్ పాఠశాల విద్యార్థులకు భోజనం చేసేందుకు 40 ప్లేట్స్ అలాగే 40గ్లాసులను విద్యార్థులకు అందించారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బొమ్మేన భూమేష్ఉపాధ్యక్షుడు బాలే ప్రశాంత్ పాఠశాల ఉపాధ్యాయుడు కిరణ్ లయన్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేని కలిసి వినతిపత్రం అందించిన ఎత్తిపోతల నూతన కార్యవర్గం



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** బిక్కవోలు మండలం ఇల్లపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా ఐదు మెట్ట గ్రామాలకు మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.గురువారం ఇల్లపల్లి ఎత్తిపోతల నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే నల్లమిల్లిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ఇల్లపల్లి ఎత్తిపోతలతో తన తండ్రి మూలారెడ్డి కాలం నుంచి అనుబంధం ఉందని తాను 2014లో ఎమ్మెల్యే అయిన తర్వాత ఎత్తిపోతల పథకానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు.దీంతో తుమ్మలపల్లి,ఇల్లపల్లి, రంగాపురం, మర్రిపూడి మెట్టు భూముల్లోని రెండు పంటలకు నీరందుతుందని అన్నారు.ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో 24 ఎత్తిపోతల పథకాల్లో తమది ఆదర్శవంతమైనదని రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థసే గుర్తింపు పొందిందని కార్యాహక అధ్యక్షులు పుట్టా సోమన్న చౌదరి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎత్తిపోతల కార్యవర్గ సభ్యులు నల్లమిల్లి భీమేశ్వర రెడ్డి,అనుసూరి సుబ్బారావు, వాడపల్లి జోష్ బాబు,కూరకాల శ్రీను, చీకట్ల భీమరాజు తదితరులు ఉన్నారు.

## వాహనాలకు సంబంధించిన ఒరిజినల్స్ పత్రాలు ఉంటే బాధితులకు అందిస్తాం..

- పెద్ద శంకరంపేట ఎస్ఐ శంకర్.



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 13:** గత కొన్ని నెలలుగా ఎలాంటి పత్రాలు లేని ఐదు వాహనాలను పెద్ద శంకరంపేట పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ నందు భద్రపరిచారు.. ఇందులో డిస్కవరీ 125 ఒక వెహికల్ నం TS29AS4082.. నాలుగు ఆటోలు వెహికల్ నెంబర్ల వారీగా TS15 UD 1030..... AP28UV 4975 షశి నెంబర్ MD2A96AYXK-WB15297..:MD2A26AAZ6DWH45589 .. పై నెంబర్లు గల వాహనాలకు సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలను పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ లో తీసుకొచ్చి చూపించినచో వాటిని వాహనదారులకు అప్పగించబడునని పెద్ద శంకరంపేట ఎస్ ఐ శంకర్ తెలిపారు..

## శ్రీ మంజునాథ సంతోషి మాత ఆలయానికి విరాళం అందజేసిన కాంగ్రెస్ నేత చంద్రకాంతరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్ లోని శ్రీ మంజునాథ సంతోషి మాత ఆలయానికి పెయింటింగ్ పనులకై తన వంతు విరాళాన్ని వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మి నర్సయ్య, దుర్గ ప్రసాద్, లక్ష్మి, కృష్ణ మూర్తి,సతీష్, సత్యనారాయణ, యాదగిరి, రాజు, రాములు, వెంకన్న, రవి,నరేష్,ప్రవీణ్, వేణు, గోపాల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం...

- ఫ్రీడమ్ ఆయిల్ కంపెనీ నిర్వాహకులను

అభినందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫ్రీడం ఆయిల్ కంపెనీ ఎండి ప్రదీప్ చౌదరిని కలిసి వారిని శాలువాతో సత్కరించారు. గతంలో తనకు ఇచ్చిన మద్దతు సి ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా చాలా అభివృద్ధి పనులు చేస్తున్నారని కొనియాడారు. బాలాజీనగర్ లో సుమారు 2.5 ఎకరాలు లలో ఫ్రీడం పార్క్ ని అభివృద్ధి చేసారని తెలిపారు. రెయిన్బో విస్తా పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో స్కూలు ఏర్పాటు చేయవలసిందిగా వారిని కోరారు. వారు సానుకూలంగా స్పందిస్తూ కూకట్పల్లి నియోజకవర్గంలో అభివృద్ధిలో మేము కూడా భాగస్వామ్యం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మార్కెట్ మార్కెటింగ్ సేల్స్ మార్కెటింగ్ చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ మారేది కాయమా, అదే పార్టీలో కొనసాగుతాడా: మాజీ పద్మ వెంకటేశం




**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి : 13** గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందిన మాజీ పద్మ వెంకటేశం ,పార్టీ మారే అవకాశం ఉందని. బంట్వారం గ్రామంలోని వివిధ అడ్డాలపై ,ప్రజల మధ్యలో గుసగుసలు వినిపిస్తున్నాయి, దీనిపై తను కాంగ్రెస్లో గ్రామంలో గెలిసి ఎంపీటీసీ పద్మ వెంకటేశం బిఆర్ఎస్ పార్టీలో చేరారు, తన పదవిని నాలుగు సంవత్సరాలు అదే పార్టీలో కొనసాగాడు ,మళ్లీ తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు,తర్వాత తన గూటికి తన చేరుకున్నారని ప్రజల మధ్యలో వినిపించింది, మళ్లీ అదే మధ్య, వివిధ అడ్డాలపై, గుసగుసలు వినిపిస్తున్నాయి, తను పార్టీ మారే అవకాశం ఉంది, తను పార్టీ మారే అవకాశం ఉంది కానీ ఏ పార్టీకి, లోకి వెళ్తాలో తెలియదు, కానీ ఆయన పార్టీ మారడం ఖాయమని గుసగుసలు, తన ఒక్కడే,మారుతారా, లేదంటే, తనతో ఇంకా ఎవరన్నా చేతులు కలుపుతారా , అని కోషన్ మార్క్ ల మిలిగింది , దీనిపై ఇంకా పూర్తి వివరాలు, త్వరలో వెలుగులకు వస్తాయని గ్రామస్తులు

## ఫుట్ పాత్‌పై వెలసిన అక్రమ నిర్మాణాలు కూల్చివేత.

- మియాపూర్‌లో ఫుట్ పాత్ అక్రమణలు తొలగింపు..
- పోలీస్ బందోబస్తు మధ్య ఫుట్ పాత్ పై ఆక్రమణల కూల్చివేతలు







**తెలంగాణ తెలుగు వెలుగు శేరిలింగంపల్లి:** మున్సిపల్ అధికారులు ఫుట్ పాత్ ఆక్రమణలపై కొరడా ఝుళిపించారు. జాతీయ రహదారికి ఇరువైపులా ఫుట్ పాత్ పై వెలసిన అక్రమ నిర్మాణాలను గురువారం కూల్చివేశారు. రోడ్డు ఆపరేషన్ రోప్ లో భాగంగా ఫుట్ పాత్ పై, రహదారులకు ఇరువైపుల వెలసిన దుకాణాలు, తోపుడు బండ్లను పోలీస్ బందోబస్తు నడుము కూల్చివేతలు కొనసాగుతున్నాయి. పాదచారులు నడిచే ఫుట్ పాత్ ను ఆక్రమించుకొని వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేశారు వ్యాపారస్తులు. గత కొన్ని సంవత్సరాలుగా ఫుట్ పాత్ కబ్జా చేసి వ్యాపారాలు చేస్తున్నారు. దీంతో పాదచారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఫుట్ పాత్ కబ్జా చేయడంతో రోడ్డు పై నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి రావడంతో పాదదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై అడ్డంగా వాహనాలు నిలపడంతో తరుచూ భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యేది. ఫుట్ పాత్ కబ్జా చేయడంతో పాదచారుల పైకి వాహనాలు దూసుకొని వెళ్లిన ఘటనలు ఉన్నాయి. రోడ్డు ప్రమాదం లో పలువురు మృతి చెందిన ఘటనలూ ఉన్నాయి. ఆల్విన్ ఎక్స్ రోడ్డు నుండి గంగారం మై హెూం జువెల్ వరకు చందానగర్ సర్కిల్ 21 మున్సిపల్ అధికారులు ఆక్రమంగా వెలసిన నిర్మాణాలను జేసీబీ సహాయంతో కూల్చివేతలు చేపట్టారు.

## పిజెఆర్ నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో సుమారు ఇరవై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, మహేష్, బషీర్, ఖలీమ్, పుట్టం దేవి, రాజు, శ్రీను, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి కాలనీ సీఐ రాజశేఖర్ రెడ్డిను కలిసిన సాయిబాబా చౌదరి..




**కూకట్పల్లి:** కెపిహెచ్బి కాలనీ సర్కిల్ ఇన్స్పెక్టర్గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న రాజశేఖర్ రెడ్డిని కెపిహెచ్బి కాలనీకి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబా చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సిఐను షాలువతో సత్కరించారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## విద్యార్థులకు వ్యాస రచన ఉపన్యాస పోటీలు



**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ ఫిబ్రవరి13:** రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు గురువారం నిర్వహించారు. సరోజినీనాయుడు జన్మదిన సందర్భంగా ఆమె ఫొటోకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. సరోజిని నాయుడు జీవిత చరిత్ర పై విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వేముల మధు, ఆంగ్ల ఉపాధ్యాయులు కొండూరి రజనీకాంత్, సిద్దె గంగారాజం, రాపర్తి నర్సయ్య లు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ ఫిబ్రవరి 13:** ఈ రోజు అల్లీపూర్ గ్రామ పంచాయతీ లో ఓం శ్రీ నేత్రాలయ ఐ కేర్ ఆధ్వర్యంలో డా' జి.మృదుల రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 80 మంది గ్రామస్థుల కి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ శేఖర్ ,ఆర్ఎంపి వెంకటేశ్వర్లు ,నాగభూషణం ,కారోబార్ రాజేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రటరీ సాయిబాబా తన స్వంత నిధులతో బోరు మోటారు రిపైర్‌కు చేయూత

### - సెక్రటరీని అభినందించిన గ్రామస్తులు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఫిబ్రవరి 13:** జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల పరిధిలోని తిమ్మానగర్ గ్రామంలో ఎనిమిది నెలల నుంచి మహంకాళి ఆలయం వద్ద రిపేర్ కు వచ్చిన బోర్ ను పంచాయతీ సెక్రెటరీ అయినా సాయిబాబా తన సొంత నిధులతో రిపేర్ చేసి 22 వేల రూపాయలు తన సొంత నిధులతో రిపేర్ చేయించి ప్రజలకు తాగునీరు అందుబాటులో తీసుకురావడం జరిగింది గత ఎనిమిది నెలల నుంచి అధికారులకు ఎంత మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు. చివరికి పంచాయతీ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లడంతో తాగునీటి సమస్యకు పరిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈ పంచాయతీ సెక్రెటరీ గారిని మహంకాళి కాలనీవాసులు శాలువాతో సన్మానించడం జరిగింది . అలాగే కాలనీవాసులు సంతోషంలో సంబరం చేసుకోవడం జరిగింది సెక్రటరీ గారికి కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పిట్లం మండలం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నల్లాల వినయ్ కుమార్ మరియు పంచాయతీ సెక్రెటరీ సాయిబాబా జిపి కార్మికులు శ్రీనివాస్ మరియు గంగాధర్ భూమయ్య మరియు గ్రామ యువకులు పాల్గొనడం జరిగింది



# సరోజిని నాయుడు జయంత్సవము, ఆంగ్ల భాషా దినోత్సవము

**తెలంగాణ తెలుగు తెలుగు ప్రతినిధి, శేరిలింగంపల్లి:** సరోజినీ నాయుడు జయంతి , ఆంగ్ల భాష దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఉదయం కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ లో గల ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు సరోజినీ నాయుడు జయంతోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటాన్ని పుష్పాంజలితో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవలింగం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్య గుండిమెడ నాగరాజు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సరోజినీ నాయుడు ' నైటింగేల్ ఆఫ్ ఇండియా' గా, స్వతంత్ర సమరయోధురాలుగా, కవయిత్రిగా, అఖిల భారత జాతీయ కాంగ్రెస్ తొలి మహిళా అధ్యక్షురాలిగా ప్రసిద్ధ చెందారు అని అన్నారు. ఈమె 1879 ఫిబ్రవరి 13న హైదరాబాదులో జన్మించారు. వీరి తండ్రి డాక్టర్ అఘోరానాథ్ చటోపాధ్యాయ, తల్లి వరదా సుందరిదేవి. చటోపాధ్యాయ గారు హైదరాబాదు కళాశాల (నేటి నిజాం కళాశాల) కి మొట్టమొదటి ప్రిన్సిపాల్ గా పనిచేసారు. ఈయన బహు భాషా కోవిదుడు. వీరు ఎడిన్బరో విశ్వవిద్యాలయం (లండను)లో డాక్టరేట్ పట్టాను పొందడం జరిగింది. తల్లి వరదా సుందరి దేవి రచయిత్రి. సరోజిని నాయుడు యొక్క తల్లిదండ్రులు విద్యాధికులు అవ్వడం వలన ఆమెకు చిన్నతనం నుండే కార్యదీక్ష, పట్టుదల, విద్యపై అమితమైన సదభిప్రాయం ఏర్పడింది. ఈమె చురుకైన, తెలివైన విద్యార్థిని. చిన్నతనం నుండి ఆంగ్ల భాషపై మక్కువ చూపి తన పదకొండవ యేట నుండే ఆంగ్ల భాషలో అనర్గళంగా మాట్లాడుతూ ఉండేది. ఆ వయసులోనే ఇంగ్లీషులో రచనలు కూడా ఆరంభించింది. ఆమె 12వ యేట మద్రాసులో మెట్రిక్యులేషన్ లో చేరి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణురాలైంది. ఆమె ఆంగ్లంలో అనేక రచనలు చేసింది. ఆమె యొక్క ప్రతిభా పాటవాలను గుర్తించిన నిజాం నవాబు ఆవిడకు విదేశాలలో ఉన్నత చదువులు అభ్యసించేందుకు స్కాలర్షిప్ ఇచ్చి ప్రోత్సహించారు. తన ఉన్నత విద్య పూర్తి చేసి 1898లో స్వదేశానికి తిరిగివచ్చి ముత్యాల గోవిందరాజులు నాయుడు ని కులాంతర వివాహము చేసికొని భారతీయ మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచింది. ఎన్ని విమర్శలు లెక్క చేయలేదు. వీరికి నలుగురు సంతానము. ఈవిడ మహిళాభివృద్ధికి, మహిళా సాధికారతకు ఎనలేని కృషి చేశారు. మహిళలకి విద్య యొక్క అవసరాన్ని గుర్తించి వారిలో చైతన్యం తీసుకురావడానికి దేశమంతట పర్యటించారు. ఆవిడ స్వాతంత్రోద్యమంలో పాలు పంచుకోవాలని తలంచి కాంగ్రెస్ జాతీయ భావాలకు




అనుగుణంగా నడుచుకుంటూ కాంగ్రెస్ మహా సమావేశాలకు హాజరవుతూ, ముఖ్యమైన నగరాలలో పర్యటిస్తూ శ్రోతలను ఆకట్టుకునే విధంగా, ముక్కుసూటిగా ఉపన్యాసాలు ఇచ్చేవారు. 'జాతి వేరని, దేశం వేరని, నువ్వు వేరని విడిగా ఉండకు. నీకు జరిగితే దేశానికి జరిగినట్లే. దేశం అనుభవించే బానిసతనం నీవూ అనుభవించ వలసినదే' అంటూ దేశమంతా తిరిగి దేశభక్తిని నూరిపోసిన వీర తిలకం. ఆమె తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వారికి సింహ స్వప్నంగా నిలిచారు. ఆవిడ దక్షిణాఫ్రికాలో భారతీయులు అనుభవిస్తున్న దుర్భర బానిసత్వాన్ని అర్థం చేసుకొని అక్కడ వారి హక్కుల కోసం పోరాడేందుకు దక్షిణాఫ్రికా వెళ్ళి ఎంతో సేవలు చేసింది. 1925లో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశములకు అధ్యక్షురాలైంది. పీడిత ప్రజల విమోచనానికి జాతి, మత, కుల విభేదాలు ఇనుప సంకెళ్ళని, భారతీయులందరూ ఒకటేనని, స్త్రీ, పురుష భేదము లేకుండా త్యాగం చేస్తే గాని జాతి బానిసత్వం నుండి విమోచన పొందదని, అవసరమైతే ప్రాణత్యాగాలకైనా వెనుకాడవద్దని, బానిస భావంతో తరతరాలు క్రుంగిపోతూ బ్రతికేకంటే త్యాగంతో ఒక తరం అంతరించి, భావి తరాలవారికి స్వేచ్ఛను ప్రసాదించడం జాతీయ కాంగ్రెస్ లక్ష్యమని మహోపన్యాసమిచ్చి లక్షలాది ప్రజలను స్వాతంత్ర్య పిపాసులుగా తయారు చేసింది. కెనడా, అమెరికా,



తూర్పు ఆఫ్రికా మొదలగు దేశాలలో పర్యటించి మన స్వాతంత్ర్య అవసరాన్ని వారికి వివరించడం జరిగింది. మహాత్మా గాంధీజీ అరెస్టు తరువాత స్వాతంత్రోద్యమాన్ని ముందుకు నడిపించింది. క్విట్ ఇండియా ఉద్యమం సమయంలో కారాగార శిక్షను నవ్వుతూ అనుభవించింది. వారు నివసించిన ఇల్లు గోల్డెన్ త్రెషోల్డ్ ను హైదరాబాదు విశ్వవిద్యాలయము ఉపయోగార్థం విరాళంగా అందించడం జరిగింది. స్వాతంత్ర్యానంతరం ఆమె దేశానికి చేసిన సేవలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఉత్తరప్రదేశ్ గవర్నర్ గా నియమించింది. ఆవిడ గౌరవార్ధం సికింద్రాబాదులోని ఒక మార్గానికి అలాగే మెహెదీపట్నంలో గల ప్రభుత్వ నేత్ర వైద్యశాలకు ఆవిడ పేరు పెట్టడం జరిగింది. మన రాష్ట్ర ప్రభుత్వం అవిడ గౌరవార్ధం సరోజినీ నాయుడు జన్మదినమైన ఫిబ్రవరి 13ను ఆంగ్ల భాషా దినోత్సవము గా ప్రకటించి 2025 సంవత్సరము నుండి అమలు చేయుచున్నారు. అని అన్నారు. తనే దేశం, దేశమే తనుగా భావించి దేశసేవ చేసిన అభేద భావాలమూర్తి. రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక, సాహిత్య రంగాలలో రకరకాలుగా సేవలు చేసి మానవసేవ చేయదలుచుకున్న వారికి మార్గాలు అనేకం అని నిరూపించిన మహిమాన్వితురాలు. జీవితమంతా మానవసేవకు, దేశ సేవకుడైన జీవితాన్ని అంకితం చేసి తన డెబ్బైయ్యవ యేట 1949 మార్చి 2న లక్నోలో ప్రశాంతంగా కన్నుమూశారు. వారి కుమార్తె పద్మజా నాయుడు కూడా వెస్ట్ బెంగాల్ గవర్నర్ గా పనిచేయడం జరిగింది. ఇది దేశ చరిత్రలో తల్లీ కూతుర్లు ఇద్దరూ గవర్నర్లుగా పనిచేయడం ఒక అరుదైన గౌరవం. మన దేశంలో మహిళలు ఆవిడ జన్మదినమైవ ఫిబ్రవరి 13ను జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహించు కుంటున్నారు. నేటి యువ మహిళలు ఆవిడ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని మహిళా సమస్యల పరిష్కారానికై కృషి చేయాలి"లి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల అధ్యాపకులు సుబ్బలక్ష్మి, . మంగ, మాధురి, మధుసూదన్ రెడ్డి తదితర అధ్యాపకులు, విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ కోటి విలువ లింగేశ్వర మఠం వార్షికోత్సవ వేడుకలు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట మండలం తంగడపల్లి శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం, శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం గంగమయ్య గుట్ట 29వ వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని మొదటి రోజు షటస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివచార్య మహాస్వామి వారి కరకమలములచే ప్రథమముగా గోపూజ, ధజారోహణము,యాగశాల ప్రవేశము, అఖండ దీపారాధన, ఆవాహికమంటపారాధన, అగ్ని ప్రతిష్ట నిర్వహించారు. పూజ గురువర్యులు లోక కళ్యాణం కోసం, భక్తులందరూ కూడా సస్యశ్యామలమైనటువంటి పంటలతో ,ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆలయ ప్రాంగణంలో ఏడు రోజులపాటు చండీ హవనం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.సాయంకాలం దేవి భాగవత పురాణము తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు జంగం మహేష్ స్వామి, మడివాలయ స్వామి,విజయ స్వామి, ఓంకార్ స్వామి, బన్నయ్య స్వామి, దంపతులు భక్తులు పాల్గొన్నారు.

## పని ప్రదేశాలలో లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### ● బి ,రమేష్, కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** పని ప్రదేశాలలో లైంగిక వేధింపులకు పాల్పడితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి. రమేష్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర గారి ఆదేశాల మేరకు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి బి రమేష్ గురువారం జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అవగాహన కల్పించారు. పి ఓ ఎస్ హెచ్ చట్టం 2013 పని ప్రదేశాలలో స్త్రీలపై లైంగిక వేధింపులు జరపరాదని, జరిపిన వారు కఠినంగా శిక్షించబడతారని తెలిపారు. మహిళా ఉద్యోగులు కార్మికులు ఎక్కడైనా లైంగిక వేధింపులకు గురైతే ఫిర్యాదు ఇవ్వవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీధర్ రావు, అటవీ శాఖ ఉద్యోగులు, ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంకు దాతలు ఇచ్చిన బంగారం, వెండి వస్తువులు ఎండోమెంట్‌కి అప్పగింత...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో కూకట్ పల్లికి చెందిన స్థానికులు, దాతలు ఇచ్చిన బంగారం , వెండి (బంగారు కిరీటములు/ ఆభరణాలు) వస్తువులు అందరి సమక్షంలో ఎండోమెంట్ కమిటీ వారికీ కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు గురువారం అప్పగించారు. ఈ కార్యక్రమంలో యం ఎల్. ఎ మాట్లాడుతూ సుమారుగా 637 గ్రాములు బంగారం, సుమారు 500 గ్రాములు వెండి వస్తువులు అప్పగించడం జరిగిందనీ వీటిని ప్రతి పండుగలకు స్వామివారికి అలంకరించటం జరుగుతుందని అలాగే రామాలయం పక్కన ఉన్న స్థలం యజమానులతో మాట్లాడి వాటికి సంబంధించి బ్రాహ్మణులకు నివాసయోగ్యం కొరకు మరియు వంటశాలగా ఉపయోగించడం కొరకు ఆలోచన చేస్తున్నామని తెలియజేశారు. అలాగే 20 అడుగుల హనుమంతు విగ్రహం ఏర్పాటు చేయటానికి శిల్పుల నుండి డ్రాయింగ్స్ తెప్పించడం జరిగిందని, ఇప్పటికే రామాలయానికి దాతలు ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి పండుగలు వచ్చే భక్తులకు సౌకర్యాలు అన్నీ కల్పించాలని మొదటగా వచ్చిన వారికి పూజలు జరిపించాలని వారికి ఎటువంటి ఇబ్బందులకు తలెత్తకుండా చూడాలని ఈవో సూచించారు. రామాలయం అందరిదీ కాబట్టి అందరికీ సమానంగా పూజ జరిపించాలని రామాలయంలో ఇంతక ముందు కన్నా ఆదాయం పెరిగిందని కాబట్టి శ్రీరామనవమి ఇతర పర్వదినాలలో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి ఎక్కువ నిధులు వచ్చేటట్టుగా ప్రయత్నించాలని ఈఓ తెలిపారు. ప్రసాదం ప్రతిరోజు భక్తులకు అందించాలని సూచించారు. సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, తులసీరామ్, సూర్యరావు, దేవాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జనరిక్ మెడికల్, జనరల్ స్టోర్స్ ప్రారంభించిన నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం కుతుకులూరులో శ్రీ అనంతలక్ష్మి గణపతి జనరిక్ మెడికల్,జనరల్ స్టోర్స్, ఎస్ బి ఐ సేవా కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లిని పూలమాల, శాలువతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో పడాల వెంకట రామారెడ్డి, కుతుకులూరు,రామవరం సర్పంచులు గొల్లు హేమ తులసి,గిరడా గంగాభవాని, కొవ్వూరి హనుమంత రెడ్డి, ప్రశాంతి విద్యానికేతన్ అధినేత నల్లమిల్లి తాతారెడ్డి, టిడిపి నేతలు తమలంపూడి సూర్రెడ్డి, పులగం వెంకటరెడ్డి, కొవ్వూరి రామారెడ్డి, మండపేట నీటి సంఘం అధ్యక్షులు పడాల వెంకట సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ పులగం బుల్లి రెడ్డి, మెడికల్ షాప్ అధినేతలు కర్రి తాతా రెడ్డి, కర్రి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గత 4 సంవత్సరాల నుంచి పని చేస్తున్న కార్మికులను తక్షణమే పర్మనెంట్ చేయాలి

- సదాశివపేట మండల పరిధిలోని ఎంఆర్ఎఫ్ కార్మికులను పర్మనెంట్ చేయకుండా యజమాన్యం కార్మికుల శ్రమను దోచుకుంటున్న ఎంఆర్ఎఫ్ యజమాన్యం
- కార్మికుల పట్ల యాజమాన్యం మొండి వైఖరి నశించాలి
- పరిశ్రమ గేటు ముందు ఉదయం నుండి కార్మికుల ఆందోళన
- ఆందోళనకు మద్దతు పలికిన సిఐటియు నాయకత్వం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఎంఆర్ఎఫ్ అంకినపల్లి పరిశ్రమ లో గత నాలుగు సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయాలని ఈరోజు ఉదయం నుండి పరిశ్రమ లో పరిశ్రమల గేటు ముందు ఆందోళన నిర్వహించడం కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్స్ ను సమస్యను పరిష్కరించాలని తక్షణమే కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈరోజు పరిశ్రమ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న కార్మికులకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ () పరిశ్రమలో గత నాలుగు సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కార్మికులను తక్షణమే పెర్మనెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు కార్మికులను తీసుకునేటప్పుడు 3 సంవత్సరాల తర్వాత పర్మనెంట్ చేస్తానని యజమాన్యం చెప్పి కార్మికులను తీసుకుంటుంది . నెలకు పదివేల రూపాయలు ఇచ్చి కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుం టుందన్నారు . ఈ కార్మికులు ఇప్పటికీ పని చేయపట్టి నాలుగు సంవత్సరాలు అయిన ఇంతవరకు పర్మినెంట్ చేయకపోవడం దుర్మార్గమన్నారు. దాదాపు 350 మంది ఈ విధంగా శ్రమదోపికి గురవుతున్న పరిస్థితి ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో ఉంది అన్నారు ఈ కార్మికుల యొక్క వయసు 25 సంవత్సరాల లోపు ఉన్నారు యజమాన్యం వీరితో తీవ్రమైన పని చేయించుకుంటుంది అన్నారు వీరికి కనీసం కనీస వేతనం కూడా అమలు చేయకుండా తక్కువ జీతాలు ఇచ్చి పని చేయించుకుంటున్న ఎంఆర్ఎఫ్ యాజమాన్యంపై లేబర్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పరిశ్రమలో ఎవరైనా కార్మికులు ఏదైనా సమస్య అడిగితే వెంటనే వారిని డ్యూటీ నుంచి తీసివేయడం యజమానురానికి అలవాటైపోయింది అన్నారు కార్మికుల యొక్క శ్రమతోనే యజమానియం విపరీతంగా లాభాలు అర్జిస్తుంది అన్నారు కార్మికుల సమస్యలు అడుగుతే మరుసటి రోజే గేటు దగ్గర ఆపేస్తున్నారు అన్నారు ఈ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు సరైన సౌకర్యాలు చట్టపరమైన హక్కులు లేవు అన్నారు తక్షణమే ఎంఆర్ఎఫ్ యజమాన్యం గత నాలుగు సంవత్సరాల నుంచి పని చేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈరోజు ఆందోళనలో పాల్గొన్న కార్మికులు రేపు ఎవరిని కూడా డ్యూటీ ఆపకూడదని అన్నారు యధావిధిగా డ్యూటీకి వచ్చేటట్లు యజమాన్యం ప్రయత్నం చేయాలని ఆయన కోరారు యజమాన్యం కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యలను ఆపాలని ఆయన అన్నారు కార్మికులు చేస్తున్న పోరాటానికి సిఐటి సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని రాబోయే కాలంలో వారి సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఎల్లవేళలా ముందంజలో ఉంటుందని ఆయన అన్నారు



## ఖేడ్‌లో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఫిబ్రవరి 13:** నారాయణఖేడ్ నియోజకవర్గం ఫిబ్రవరి 15వ తేదిన బంజారా ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ 286వ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 14వ తేదీన ఉదయం 10 గంటలకి శ్రీశ్రీశ్రీ సంగ్రామ్ మహారాజ్ కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి గారి ఆధ్వర్యంలో మంగల్ పెట్ దుర్గ భవాని మాత దేవాలయం నుండి రాజీవ్ గాంధీ చౌరస్తా వయా శివాజీ చౌక్ మరియు సేవాలాల్ చౌక్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అనంతరం మా ఫంక్షన్ హాల్ లో (మహ భోగ్ భండార్) అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరవుతున్నారు కావున ఇట్టి కార్యక్రమానికి నాయక్ కార్భారీ పూజారులు మరియు ఉద్యోగ సంఘాల నేతలు మరియు ఇతర ఉద్యోగస్తులు ప్రజలు, ప్రజా ప్రతినిధులు,పార్టీలకు అతీతంగా ఇట్టి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయగలరని కోరుతున్నాం ఇట్లు పిఎస్ఆర్ సోషల్ మీడియా నారాయణఖేడ్ నియోజకవర్గం

## లక్ష ఓట్ల మెజార్టీతో రాజశేఖరం గెలుపు ఖాయం: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఈ నెల 27వ తేదీన జరిగే తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు పట్టభద్రులంతా ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు. గురువారం అనపర్తి నియోజకవర్గం లోని లక్ష్మీ నరసాపురం, పెద్దాడ,ఇల్లపల్లి, సింగంపల్లి గ్రామాల్లో పట్టభద్రుల ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ఈ ఎనిమిది నెలల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎంతో పాటు పడుతున్నారని అదే విధంగా రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, యువతకు ఉద్యోగ అవకాశం కల్పించడం కోసం విశేష కృషి చేస్తున్నారని అన్నారు.ముఖ్యంగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా టీచర్ ఉద్యోగాలు భర్తీ చేయడం కోసం ప్రయత్నం చేయడంతో పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించాలనే ఆకాంక్ష పట్టభద్రుల్లో కనిపిస్తుందని దీంతో దాదాపు లక్ష ఓట్ల మెజారిటీతో విజయం సాధించటం ఖాయమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మోకా ఆనంద సాగర్, పలువురు ఎన్‌డిఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాటమయ్య రక్షణ కవచం పై గౌడ్‌లకు అవగాహన కల్పించిన ఎక్సైజ్ డిపార్ట్మెంట్....

**పాలకుర్తి:**పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామంలో కాటమయ్య రక్ష కవచం ఆప్కారి శాఖ ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగింది.పుట్నూర్ గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు, కాటమయ్య రక్షణ మోగులు ఇవ్వడం పై గౌడ కులస్తులు చాలా ఆనందంతో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేసారు, కాటమయ్య రక్షణ కవచం ఇవ్వడం పై గౌడ కుటుంబ సభ్యులు చాలా ఆనందంగా ఉందన్నారు.



## కాంగ్రెస్ పాలనలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

- అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్తంగి శ్రీనివాస్ గౌడ్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 తెలుగు వెలుగు :**వికారాబాద్ మండలం సిద్దులూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముందుగా తెలంగాణ శాసనసభాపతి వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ కు ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో సిద్దులూర్ గ్రామంలోని ప్రైమరీ స్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల కింద టాయిలెట్స్ బాత్రూమ్స్ ఫ్లోరింగ్ ఎలక్ట్రికల్స్ తాగునీరు 7 లక్షల నిధులతో అభివృద్ధి చేయడం జరిగింది. అదేవిధంగా హైస్కూల్ లో టాయిలెట్స్ బాత్రూమ్స్ తాగునీరు మూడు లక్షల నిధులతో సమకూర్చడం జరిగింది . గ్రామపంచాయతీ ఆఫీస్ నందు తాగునీరు బిల్డింగ్ పెయింటింగ్స్ ఫర్నిచర్ అందంగా రెన్యూవేషన్ 3లక్షల నిధులతో అభివృద్ధి చేయడం జరిగింది. కాంగ్రెస్ పాలనలో 35 లక్షల సిసి రోడ్డు అంగన్వాడీ ఇన్ కంప్లీట్ బిల్డింగ్ 5 లక్షలతో సైడ్ డ్రయిన్ హండ్రెడ్రైన్ లాంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో చేయడం జరిగింది.ఎస్సీ సబ్ ప్లాన్ కింద ఎస్సీ కాలనీలో 13 లక్షలు సీసీ రోడ్లు వర్క్ ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో ఇబ్బందిగా ఉన్న రాష్ట్రమంతా రైతు రుణమాఫీ రైతు భరోసా ఇవ్వడం జరుగుతుంది. సీఎం రిలీఫ్ ఫండ్ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో ఎంతోమందికి ఆసరాగా నిలిచింది కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు అర్హులందరికీ అందించడం జరుగు తుంది.రాబోయే స్థానిక సంస్థల్లో జడ్పిటిసి,ఎంపిటిసి సర్పంచులను ఆదరించి కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి సాధించగలమని తెలియజేయడం జరిగింది. గ్రామ పెద్దలు లింగారెడ్డి, మాజీ సర్పంచులు, మల్లేశం,అంజయ్య, ప్రభాకర్, శివరాములు, యాదయ్య, జహంగీర్, పరమేష్, నమ్ము, రమేష్, మాణిక్యం, కుమార్,పరమేశ్వర్, యాదయ్య,రాజు, పరమేష్, శేఖర్, పార్టీ కార్యకర్తలు,పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో బన్సల్ క్లాసెస్ ప్రభంజనం







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి 13 తెలుగు వెలుగు** :జేఈఈ మెయిన్స్-2025 మెదటి సెషన్ పరీక్ష ఫలితాల్లో హైదరాబాద్ లోని బన్సల్ క్లాసెస్ విద్యాసంస్థ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు ఆ సంస్థ డైరెక్టర్ నల్లగోని రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్షలో వేదాంత్ సరోఫ్ 99.84 పర్సంటైల్ సాధించగా, వైభవ్ శివాలే 99.71, అరూప్ సర్కార్ 99.21, చింతపట్ల విశాల్ బాబు, 96.50 పర్సంటైల్ తో సత్తా చాటరని వెల్లడించారు. బన్సల్ క్లాసెస్ విద్యాసంస్థలో విద్యార్థుల నిరంతర కృషితో పాటు, అనితరసాధ్యమైన ప్రోగ్రాంలు, పటిష్ట ప్రణాళికలు, మైక్రో షెడ్యూల్స్, నిబద్ధతతో కూడిన వారంతపు పరీక్షలు, ర్యాంకింగ్ సిస్టమ్, టాప్ ఫ్యాకల్టీ శిక్షణ వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని అత్యుత్తమ మార్కులతో బన్సల్ క్లాసెస్ విద్యాసంస్థ ప్రభంజనాన్ని సృష్టిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించిన విద్యార్థులను ఆయన, ఆ విద్యాసంస్థ జీఎం మామిడి నరేష్ రెడ్డి, డీన్ శ్వేతా నాయుడు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు. తమ విజయానికి కారణమైన అధ్యాపకులకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుద్యోగుల పక్షాన పోరాడే అవకాశం ఇవ్వండి

- కాంగ్రెస్,బీజేపీ అభ్యర్థులకు ఓట్లు వేస్తే అర్థమే ఉండదు
- దొడ్ల వెంకట్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఈ సందర్భంగా తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మెదక్ నిజాంబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి దొడ్ల వెంకట్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం తాగుతూ... ఫీజులు వసూలు చేస్తున్నటువంటి వ్యక్తికి మనం ఓటు వేస్తే అవినీతికి ఓటు వేసినట్టే అవుతుంది. అలాగే బిజెపి అభ్యర్థి ఏ సమయంలో ఏ పార్టీలో ఉంటాడో ఆయనకే తెలియదు అలాంటికి వ్యక్తికి ఓటు వేయడం శుద్ధ దండుగని ఆయన అన్నారు. దయచేసి నిరుద్యోగుల పక్షాన పోరాడడానికై పట్టభద్రులు,ఉపాధ్యాయులు నన్ను నమ్మి ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే నిరుద్యోగుల పక్షాన పోరాడి వారికి న్యాయం చేయగలుగుతానని అన్నారు. పట్టభద్రులు ఓటు అమ్ముకునే సాంప్రదాయాన్ని పూర్తిగా విస్మరించాలని ఇది ఒక అదృష్టంగా భావించాలని నిజాయితీ కలగినటువంటి వారికి నిజాయితీగా ఓటు వేస్తే పట్టభద్రుని ఓటుకు చాలా విలువ ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సందీప్,సయ్యద్ రషీద్,అనిల్.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన భీమన్న యూత్ సాంస్కృతిక కార్యక్రమాలు



**రాయికల్ రూరల్ ఫిబ్రవరి 13:** రాయికల్ పట్టణంలోని భీమయ్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతలను అలరించాయిగ్రామ ప్రముఖులు మాజీ కౌన్సిలర్ వల్లకొండ మహేష్ తురగ శ్రీధర్, మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మ్యకల రమేష్ ప్రెస్ క్లబ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఉప అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ లు మాట్లాడుతూ భీమన్న యూత్ చేపట్టిన సేవలను ప్రత్యేకంగా అభినందించారు అనంతరం వివిధ పాఠశాల విద్యార్థులు వివిధ వేషధారణ లో జానపద సినిమా పాఠశాలకు నిర్వహించిన నృత్యాలు చూసిన ఆహుతులు మంత్ర ముగ్ధులు అయ్యారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, సీనియర్ జర్నలిస్టు వసం లింబద్రి భీమన్న యూత్ అధ్యక్షులు పల్లికొండ సుధాకర్ , ఉప అధ్యక్షులు ద్యవల్ల గంగాధర్,కునరపు భూమెన్,దేవుని నర్సయ్య,ఆర్మూరు శేఖర్ కల్లెడ అశోక్ దేవుని చిన్న రాజం తదితరులు పాల్గొన్నారు



# ప్రేమికుల దినోత్సవం శుభాకాంక్షలు

**● ప్రేమను పగ బట్టిన కుల ఉన్మాదం**

**● ప్రేమ పెళ్లిలో కులం ఏదైనా కుల వివక్షతకు గురవుతున్నది ఎవరు ?**

**● కుల దురహంకార కత్తుల వేటకు బలవుతున్నది ఎవరు ?**

**● ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వై గీత**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 తెలుగు వెలుగు :**వీచే గాలిలో.... ఊగే కొమ్మలపై... చిలక గోరింకలు ప్రేమగా విహరిస్తాయి... బుర్రు... న ఎగిరిపోతాయి వేటగాడి దాడి నుండి కాపాడుకోవడానికి.... కానీ ఏ పక్షి గుంపు ఆ చిలక గోరింకల మీరు దాడి చేయదు!తెల్లని పావురాల జత కోరుకుంటుంది మానవ ఉన్మాదం నుండి ఎర్రని రక్తం ఎప్పటికీ చిందించకూడదని స్వేచ్ఛగా విహరించాలని..... కానీ ఏ పక్షి గుంపు ఆ పావురాల జత మీద దాడి చేయదు!!రెండు మానవ హృదయాలు కోరుకుంటాయి చిలక గోరింకల లాగా... ఎగిరే పావురాలు లాగా..... స్వేచ్ఛగా విహరించాలని..... కానీ ఒక మానవ మృగాల గుంపు వచ్చి ఈ హృదయాలను బద్దలు కొట్టి హింసిస్తుంది....?ఎందుకంటే వాళ్లు ప్రేమించుకున్నారు ఎందుకంటే వాళ్లు వారి కన్నా తక్కువ "కులం" వారిని ప్రేమించారు ఎందుకంటే వాళ్లు వాళ్ల "ఆర్థిక స్తోమత" కు తక్కువగా ఉన్న వారిని ప్రేమించరు... కాబట్టి వాళ్ల ప్రేమ నిరాకరించబడుతుంది. వాళ్ల ప్రేమను తుంచి వేయబడుతుంది. వాళ్ల ప్రేమ మీద దాడి చేయబడుతుంది. చివరకు వాళ్లను వాళ్ల ప్రేమను చంపి వేయబడుతుంది.మానవత్వం ఎరుగని కుల దురాహంకారం: ప్రేమించి కులాంతర వివాహాలు చేసుకున్న ప్రేమ జంటలపైన కులం పేరుతోటి మతం పేరుతోటి జరుగుతున్నటువంటి హింస ఖండా నేటి ఆధునిక భారతంలో కూడా కొనసాగుతుంది అంటే టెక్నాలజీ ఎంత పెరిగిన మనుషులలో మార్పు ఎందుకు లేదు? జీవించి ఉండడం కన్నా అంతం చెయ్యాలి అని ప్రతికార చర్యకు ఎందుకు పోతున్నారు? కులం ఏది అయినా మనిషిని మనిషిగా ఎందుకు గౌరవించడం లేదు? ప్రేమకు కులం లేదు కానీ ప్రేమించుకున్న మనుషుల పట్ల ఉన్మాదం చెలరేగుతుంది.కులం ఏదైనా వివక్షను ఎదుర్కొంటున్నది మహిళలే: కులాంతర వివాహాలు చేసుకున్న అమ్మాయిలు తన జీవిత భాగస్వామి పెళ్లయ్యాక తమకన్నా సామాజికంగా వెనుకబడిన కులం అయితే కులం తక్కువ వాడిని పెళ్లి చేసుకుంది అని సమాజంలో వివక్షను ఎదుర్కొంటుంది పుట్టింటి వారి ఇంటికి రాక నిరాకరించబడుతుంది సమాజంలో ఇదొక రకమైన వివక్ష అయితే తన జీవిత భాగస్వామి తమ కన్నా ఎక్కువ కులం వాడైతే కులం తక్కువ గల అమ్మాయి మా ఇళ్లల్లోకి వచ్చిందని వెలివేతకు గురవుతుంది ఇంట్లోకి రావడానికి నిరాకరించబడుతుంది ఒక అమ్మాయి ప్రేమ పెళ్లి చేసుకున్నప్పుడు ఏదో ఒక వివక్షను కచ్చితంగా ఎదుర్కోవాల్సి వస్తుంది.కులఉన్మాద కత్తులకు బలవుతున్న దళిత యువకులు కులాంతర ప్రేమ పెళ్లిళ్లు చేసుకున్న యువకులలో తమకన్నా తక్కువ కులం అమ్మాయిలను పెళ్లి చేసుకుంటే తన కులం నుండే ఇంట్లో నుండి వెలివేతలకు గురవుతుంటాడు వివక్షను ఎదుర్కొంటాడు కానీ తమ కన్నా ఎక్కువ కులం అమ్మాయిలను పెళ్లి చేసుకున్న దాంట్లో అత్యధికంగా కుల ఉన్మాదపు కత్తుల వేటలో బలైన వారు దళిత యువకులే ఉన్నారుప్రేమకు కులం, ఆస్తులు అంతస్తులు కాదు ఆశయం



ముఖ్యం ప్రేమ అనేది ఒక కులాన్ని , ఆస్తులను, అందాన్ని చూసి ప్రేమిస్తే అది ప్రేమ కాదు అది శాశ్వతంగా నిలవదు జీవిత భాగస్వామి మనసు, ప్రేమ,త్యాగం మంచితనం తో ఉండాలి అది ఒక ఆశయం కోసం పనిచేసే లక్ష్యం ఉండాలి.ఆశయాల కోసం పనిచేసిన అమర ప్రేమల ఆదర్శం సమాజంలో మానవ అభివృద్ధి కోసం ముసమానతలు రూపుమాపటం కోసం కఠిన పేదరికం అనుభవిస్తూ.. తన కడుపున పుట్టిన పిల్లలు చనిపోతున్న కానీ పిల్లలకు పాలకు బదులుగా రక్తం వస్తున్న కూడా తన కుటుంబం కన్నా వ్యవస్థ లో ఆర్థిక, సామాజిక అసమానతలు రూపుమాపడం కోసం పాటుపడిన మహెూన్నత మైన ప్రేమ జంటలు మనకు ఆదర్శం.. కారల్ మార్క్స్ జెన్నీ మార్క్స్ ప్రేమ నేటి యువ ప్రేమ పక్షులకు కు ఆదర్శం......సావిత్రిబాయి పూలే మహాత్మ జ్యోతిరావు పూలే దాంపత్యం వారి జీవిత త్యాగాలు మాకు ఆదర్శం.....డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రమాబాయి అంబేద్కర్ ల జీవిత త్యాగాలు ఆదర్శం... ప్రేమలో నిలిచి గెలిచిన ప్రేమలకు శుభాకాంక్షలు ఈ వ్యవస్థలో కూరుకుపోయిన కుల ఉన్మాదపు గోడలను బద్దలు కొట్టి అంతరాల దొంతరల సమాజాన్ని మార్చుటకై కులాంతర ప్రేమ వివాహాలు చేసుకుని కుల అసమానతలు రూపుమాపుటకై సమానత్వానికై పయనిస్తున్న జంటలకు శుభాకాంక్షలు తెలుపుతూ...ఆశయాల ప్రేమకు స్వాగతం స్వేచ్ఛ సమానత్వానికై పోరాడుదాం!నిర్ణయాధికారా హక్కు కాలరాస్తున్న ఉన్మాద చర్యలపై గర్జిద్దాం!!జీవించే హక్కు పై జరుగుతున్న దాడి నుండి ప్రేమ జంటలను కాపాడుకోవడానికి పోరాడుదాం!!!

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలి

**● స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి**

**గంగాధర, ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ బిజెపి పార్టీతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్న బిఆర్ఎస్ పార్టీ.బిజెపికి ఓటు వేస్తే పట్టభద్రులకు ఒరిగేది ఏముండదు. పదేళ్లపాటు పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ.ట్యూటర్ స్థాయి నుండి విద్యాసంస్థలు ఏర్పాటు చేసే స్థాయికి ఎదిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి కి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గంగాధర మండలం మంగపేట గ్రామపంచాయతీ పరిధిలోని జివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల, స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సన్నాహక సమావేశం నిర్వహించారు.సమావేశంలో భాగంగా మండలం కురిక్యాల నుండి జివిఆర్ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పట్టభద్రులు వందలాదిగా బైకు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి వేసి గెలిపించాలని కోరారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ స్థానమని, రాజకీయ కురువృద్ధుడు,



పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉన్న జీవన్ రెడ్డిని గెలిపించిన విధంగానే పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన వుట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత పదేళ్లలో పట్టభద్రులు నిరుద్యోగులు, ఉద్యోగులను బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలా మోసం చేసిందో ప్రజలందరికీ తెలుసు అన్నారు.పోటీ పరీక్షలను నిర్వహించిన క్రమంలో పేపర్ను లీక్ చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని, పాన్ షాపులు, జిరాక్స్ సెంటర్లలో పోటీ పరీక్షల పేపర్లు అమ్మిన చరిత్ర బిఆర్ఎస్ పాలనలో జరిగిందని గుర్తు చేశారు. బిజెపి పార్టీతో బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని పార్లమెంట్ ఎన్నికల్లో అమ్ముడుపోయినట్లు మరోసారి అమ్ముడు పోవడానికి సిద్ధమైందన్నారు.పదేళ్లలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు లేవని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేసి, గ్రామం తప్పకుండా ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. చొప్పదండి



నియోజకవర్గం లోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్సీ ఎన్నికలను మొదలుకొని స్థానిక సంస్థల ఎన్నికల వరకు రాష్ట్రంలో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండానే కానీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, పుల్కం నరసయ్య, మాజీ వైస్ ఎంపీపీ రాజగోపాల్ రెడ్డి, వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్, తోట సంధ్యా కరుణాకర్, దుబ్బాసి బుచ్చయ్య, బుర్గు గంగన్న, కర్ర విద్యాసాగర్ రెడ్డి,దోర్నాల శ్రీనివాసరెడ్డి, సత్తు కనుకయ్య, పద్నాల రాజన్న, చక్రపాణి,అట్ల శేఖర్ రెడ్డి, రోహిత్ రెడ్డి, మల్లేశం చందు, మధు, శంకరయ్య, మ్యాక వినోద్,తదితరులు పాల్గొన్నారు.

# బోనస్‌కు ఎగనామమేనా...!

**● బోనస్ రాక రైతుల ఎదురు చూపు...!**

**● ప్రభుత్వ వాగ్దానంతో అధిక విస్తీర్ణంలో సాగు.**

**● అష్టకష్టాలూ పడి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయాలు**

**● 60 రోజులైనా అందని బోనస్..**

**● రైతులకు తప్పని ఎదురు చూపులు..!**

**● రైతుల్లో అసహనం..!**

**బయ్యారం, ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** మండలంలో 2024-25 ఖరీఫ్ లో 2884 రైతులు,కౌలు రైతులు 1,54,570 క్వింటాళ్ల సన్న ధాన్యం ఐకేపి,సొసైటి ధాన్యం కోనుగోలు సెంటర్లో ప్రభుత్వంనకు అమ్మకాలు చేసినట్లు ప్రభుత్వ అధికారులు నుండి సమాచారం లెక్కలు, మరి కొంత మంది రైతులు సుమారు 24 వేల క్వింటాళ్ల ధాన్యం సన్న, దొడ్డు రకాలు ప్రయివేటు మార్కెట్లో అనధికారికంగా అమ్మకాలు చేసినట్లు సమాచారం. ప్రభుత్వం సన్న ధాన్యంనకు బోనస్ ఇస్తుందనే ఆశతో చాలా మంది రైతులు కొనుగోలు సెంటర్లో కి ధాన్యం అమ్ముకున్నారు.రైతులు అమ్మకాలు చేసి 60,రోజులు అవుతున్నా బోనస్ నగదు చెల్లింపుల్లోనూ కాంగ్రెస్ సర్కారు తన మాయ మాటలతో మార్క్ చూపిస్తోందని పలువురు మండల రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీంతో అన్నదాతలు బోనస్ బ్యాంకు ఖాతాలలో నేటికీ పడక పోవడంతో



భగ్గు మంటున్నారు. వరి పంట పండించిన రైతుల్లో ఏ ఇద్దరు ఎదురుపడినా బోనస్ గురించే రైతులు ఒకరి నొకరు ఆరా తీస్తున్నారు. 'బోనస్ డబ్బులు పడ్డయా మావా..' అంటూ రైతులు పలుకరిస్తుండగా.. 'బోనస్ డబ్బులు ప్రభుత్వం అందరికీ వెయ్యడం లేదని రైతులు నిట్టూరుస్తున్నారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా వంటి పథకాలను ఇప్పటికీ పూర్తిస్థాయిలో అర్హులకు అందించని ప్రభుత్వం తాజాగా బోనస్ విషయంలోనూ అన్నదాతలను మోసం చేస్తోందా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.తాము గెలిస్తే క్వింటా వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్.. తీరా అధికారంలోకి వచ్చాక ఆ హామీని తీసి పక్కన పెట్టింది. పైగా సవా లక్ష షరతులు పెట్టింది.కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామంటూ మెలికలు పెట్టింది.దీంతో చేసేదేమీ లేక రైతులందరూ అష్టకష్టాలూ పడి సన్నాలు పండించారు. రైతులకు భారమైనప్పటికీ వారి ధాన్యం తీసుకెళ్లి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ వస్తే.. తమ రెక్కల కష్టం పోయినా.. కనీసం పెట్టుబడి అయినా మిగులుతుందని ఎంతో ఆశపడ్డారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వారి ఆశలపై ఎప్పటికప్పుడు నీళ్లు చల్లుతూ వస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.కేవలం ప్రభుత్వం ఇచ్చిన మాటను విశ్వసించిన కర్షకులు..అధిక విస్తీర్ణంలో సన్నాలను పండించి సర్కారుకు విక్రయించారు.కానీ కర్షకులపై విశ్వాసాన్ని చూడని కాంగ్రెస్ సర్కారు మాత్రం బోనస్ నగదు చెల్లింపుల్లో కాల యాపన చేస్తోంది. రోజులకు రోజులు ఆలస్యం చేస్తుండడంతో రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు. ధాన్యం విక్రయించిన రైతుల్లో కొందరికి వడ్ల నగదును మాత్రమే జమ చేసిన ప్రభుత్వం..మరి కొందరికి దానిని కూడా అందించ లేదు. చివరికి బోనస్ జమ విషయంలోనూ ఇదే విధానాన్ని అమలు చేస్తోంది. తక్కువ మొత్తంలో చెల్లించాల్సిన రైతులకు మాత్రమే బోనస్ జమ చేసి.. ఎక్కువ మొత్తంలో బోనస్ జమ చేయాల్సిన రైతులకు మాత్రం ఎగనామం పెడుతున్నట్లుగా కన్పిస్తోంది. దీంతో బోనస్ విషయంలో ఈ ప్రభుత్వం తమను దగా చేస్తోందంటూ అన్నదాతలు భగ్గున మండి పడుతున్నారు.

## మినీ మేడారం జాతరలో ప్రజల కోసం డ్యూటీ చేస్తున్న పోలీస్ వాళకు ఉచిత వాటర్ బాటిల్, కూల్ డ్రింక్స్ పంపిణి





**ములుగు జిల్లా, ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** తాడ్వాయి మండలం కేంద్రంలో గల మినీ మేడారం లో భూక్య జంపన్న బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు విషయాన్నీ గ్రహించిన భూక్య జంపన్న గత రెండు రోజులనుండి 800 వాటర్ బాటిల్ లు దాహంతో వున్నా ప్రజలకు అందచేశారు అలాగే సిబ్బందికి కూల్డ్రింగ్ కూడా అందచేశారు అలాగే మానవత్వం చాటుకున్న మన భూక్య జంపన్న సేవ చేయటంలో ప్రతి చోట ఉండి తనకు కుదిరినంత సహాయం చేస్తున్నారు అదేవిధంగా వివిధ కార్మికుల దాహన్ని తీర్చారు కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్. మండల పార్టీ అధ్యక్షులు దండుగుల మల్లయ్య, నార్లాపూర్ సర్పంచ్ సిద్ధబోయిన చిన్నక్క శివరాజ్ ఉప సర్పంచ్ అజ్మీర రతన్సింగ్ రైతు కమిటీ అధ్యక్షులు నల్ల మొక్క లక్ష్మి సమ్మయ్య సామాన్య కమిటీ సభ్యులు ఎడవల్లి మధుసూదన్ రెడ్డి,మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలంలోని చొక్కారావుపల్లి బిక్కవాగు నుంచి ఇల్లంతకుంట కు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ నంబర్ AP15AT8210 డ్రైవర్ మచా మధు ను గన్నేరువరం పోలీసులు అదుపులోకి తీసుకొని ట్రాక్టర్ ను సీజ్ చేసి. ట్రాక్టర్ యజమాని కొండినొప్పుల మహేందర్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తాండ్ర నరేష్ తెలిపారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణా కు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై నరేష్ తెలిపారు.

## భక్త మార్కండేయ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి

**జగిత్యాల,ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** పట్టణంలోని స్థానిక భక్త మార్కండేయ దేవాలయంలో 49వ వార్షిక బ్రహ్మోత్సవాల్లోనీ హెూమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా.భోగ శ్రావణి ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయానుసారముగా స్వామివారి శేష వస్త్రంతో అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఆకుపత్తిని శ్రీనివాస్, భోగ రాజకుమార్, గాధాస్ రాజేందర్, సాంబార్ కళావతి, మ్యాకల లక్ష్మి మరియు పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు మరియు మహిళలు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉత్తమ చదువులతో అత్యున్నత స్థానాలకు చేరుకొని సమాజంలో ఆదర్శంగా నిలివాలి

● కడప జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్

**కడప, ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని పోలీస్ సిబ్బందికి, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు, పోలీసు కుటుంబాల చిన్నారులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలగా నిలిచిన వారికి గురువారం పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ నగదు బహుమతులను అందచేశారు. పోలీస్ సిబ్బంది కి "ప్రస్తుత సమాజంలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు", పోలీసు కుటుంబాల చిన్నారులు, స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాల నిరోధంలో యువత పాత్ర" అనే అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీసు అమరవీరులతో పాటు సమాజంలో పోలీసుల విధులు, త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమరుల స్మారకోత్సవాలను



జరుపుకుంటామని విజేతలకు తెలియజేసారు. ఈ వ్యాసరచన పోటీలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించామని, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని అద్భుత ప్రతిభ కనబరచారని విజేతలను అభినందించారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో తరచూ పాల్గొనడం ద్వారా భవిష్యత్తులో సివిల్ సర్వీసెస్, గ్రూప్ వన్, ఇతర ప్రతిష్టాత్మక పోటీ పరీక్షలలో విజయం సాధించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సబ్జెక్టు పై పరిజ్ఞానం పెంపొందించుకుని పట్టు సాధించేందుకు దోహదపడతాయన్నారు. విద్యార్థులు మంచి అలవాట్లను పాటిస్తూ చక్కగా చదువుకోవాలని, చదువులతో పాటు మంచి క్రీడలు, చక్కటి హాబీస్ అలవర్చుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని అత్యున్నత స్థానాలకు చేరుకోవాలని, సమాజంలో నలుగురికి ఆదర్శంగా నిలిచి మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి(అడ్మిన్) శ్రీ కె.ప్రకాష్ బాబు , ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య , ఏ.ఆర్ డి.ఎస్.పి శ్రీనివాస రావు, ఆర్.ఐ లు ఆనంద్, టైటస్, వీరేష్, శ్రీశైల రెడ్డి, డి.పి.ఓ ఏ.ఓ జ్యోతి, సూపరింటెండెంట్ శ్రీనివాసనాయక్, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులను పరిరక్షించాలి

● ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మోసాలను అరికట్టాలి ● అవగాహన కార్యక్రమాలతో పాటు చట్టాలను అమలు చేయాలి

**కర్నూలు ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** వినియోగదారుల హక్కులను పరిరక్షించే విధంగా ఆయా ప్రభుత్వ శాఖలు గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు, కూరగాయలు అమ్మే దుకాణాలను నిత్యం తనిఖీ చేస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. హోటళ్ళు,సూపర్ మార్కెట్లు, ఎంఎల్ఎస్ పాయింట్స్, పెట్రోల్ బంక్లు,మార్కెట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, తూకాల్లో మోసాలు, కల్తీ ఆహారం, ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయం లాంటి మోసాలను అరికట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం సబ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీల్లో సంబంధిత శాఖల అధికారులతో పాటు కన్స్యూమర్ కౌన్సిల్ సభ్యులు కూడా ఉండాలని సూచించారు.వ్యవసాయ మార్కెట్లలో మిర్చి, పత్తి , ఇతర ధాన్యాల సేకరణ సమయంలో పెద్ద ఎత్తున జరిగే అమ్మకాల్లో తూకాల్లో ఎక్కువ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున రైతులకు అన్యాయం జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.లక్ష్యాలకు మించి తనిఖీలు నిర్వహించి, అక్రమాలు చేసే వారిపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కేసు నమోదు చేసి, కేవలం రూ.5 వేలు ఫైన్ వేస్తే చాలదని, కఠిన చర్యలు తీసుకునే విధంగా ఐపీసీ సెక్షన్లను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.వినియోగ దారులకు అవగాహన కార్యక్రమాలతో పాటు చట్టాలను కూడా అమలు పరచాలని




కలెక్టర్ ఆదేశించారు. దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్ మంజూరు చేసే సమయంలో సదరు దుకాణాల్లో వినియోగదారులకు కనీస సదుపాయాలు కల్పిస్తున్నారా ?లేదా? పరిశీలించాలని మునిసిపల్ కమీషనర్ లను ఆదేశించారు..అన్ని ప్రభుత్వ సంస్థల్లో తాగునీటి ఏర్పాటు వంటి కనీస వసతులను ఏర్పాటు చేయాలని, అలాగే ప్రైవేట్ సంస్థల్లో కూడా ఏర్పాటు చేసే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.హాస్పిటల్స్ లో దివ్యాంగుల కోసం ర్యాంపులు, తాగునీటి వంటి వసతులను ఏర్పాటు చేయాలన్నారు.. స్కానింగ్ సెంటర్ల లో తగిన సదుపాయాలు కల్పించాలని, అదే విధంగా పత్రికల్లో వస్తున్న ఫిర్యాదులను పరిగణన లోకి తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలని అడిషనల్ డిఎంహెచ్వో ను ఆదేశించారు.. వేసవి కాలం వస్తున్నందున డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ లను కూడా తనిఖీ చేసి నిర్దేశించిన ప్రమాణాలు ఉన్నాయా లేదా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.శానిటేషన్, తాగునీటి సరఫరా సక్రమంగా ఉండేలా, క్లోరినేషన్ పరీక్షలు చేసేలా చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు.మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ వాహనాల ద్వారా సరుకులు తూకం చేసేటపుడు గోనె సంచులు వేయడం వల్ల వినియోగదారులు నష్టపోతున్నారని సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా తూకాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఎస్వో ను ఆదేశించారు. వినియోగదారులు కూడా మోసాలు జరిగినప్పుడు మౌనంగా ఉండకూడదని, ప్రశ్నించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.. గ్యాస్ సిలిండర్ కు వాచర్ వేయకుండా సరఫరా చేస్తున్నట్లు సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, గ్యాస్ ఏజెన్సీ లకు తగిన చర్యలు తీసుకునేలా ఉత్తర్వులు జారీ చేయాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు.లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ,హెల్త్, ఆర్టీసీ, మున్సిపాలిటీ లు తదితర అన్ని శాఖలు వినియోగదారుల హక్కులకు భంగం కలగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. వచ్చే సమావేశం నాటికి అన్ని శాఖలు యాక్షన్ టేకన్ రిపోర్ట్ లు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారులకు అవగాహనా కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.220 పాఠశాలలో కన్స్యూమర్ క్లబ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో హోటళ్ళు, బస్ స్టాండ్లు తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు అదనపు మున్సిపల్ కమీషనర్ ఆర్జీవీ కృష్ణ, ఆదోని మున్సిపల్ కమీషనర్ కృష్ణ, వినియోగదారుల సంఘం కార్యదర్శి శివమోహన్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్, ఫుడ్ సేఫ్టీ అధికారి రాజగోపాల్ రాజు, అదనపు డిఎంహెచ్ఓ డా. భాస్కర్, ఆర్టీసి ఆర్ఎం శ్రీనివాసులు, ఆర్టీఓ లాల్ సింగ్ చౌహాన్, వినియోగదారుల పరిరక్షణ మండలి కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీరంగరాజుపాలెంలో ఎస్టీ కాలనీలో 16 లక్షలతో సిసి రోడ్లు పనులు

● ప్రారంభించి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే ఆర్వ శ్రీధర్ మరియు ముక్కా వరలక్ష్మిలు

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం శ్రీరంగరాజుపాలెం ఎస్టీ కాలనీలో 16 లక్షల రూపాయలతో వ్యయంతో గురువారం రైల్వేకోడూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు ఆరవ శ్రీధర్ కడప కూడా చైర్మన్ సతీమణి మొక్క వరలక్ష్మిలు రోడ్డుకు భూమి పూజ చేసి రోడ్డు పనులను ప్రారంభించారు గతంలో ఎన్నడు లేని విధంగా ఎస్టీ కాలనీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పెద్దపేట వేస్తూ ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మండల కోటమి నాయకులు పాల్గొన్నారు



# వీరభద్రస్వామి ఆలయంను సందర్శించిన ఆల్ ఇండియా రేడియో స్టేషన్ డెరైక్టర్ మహేష్

**రాయచోటి బ్యూరో ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** రాయచోటిలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నందు గురువారం కడప ఆల్ ఇండియా రేడియో ఇన్చార్జి స్టేషన్ డైరెక్టర్ చుండూరు మహేష్ భద్రకాళీ అమ్మవారిని,వీరభద్ర స్వామివారిని సందర్శించికొన్నారు. అర్చక స్వాములు స్టేషన్ డైరెక్టర్ మహేష్ ను ఖండువ పూలమాల తొ సన్మానించి తీర్ధ ప్రసాదాలు అందించారు. ఆలయ ఈవో వెంకటరమణారెడ్డి అర్చకులు కృష్ణయ్య స్వామి, యోగి స్వామి వీరభద్ర స్వామి మహత్యం గురించి ఆలయ చరిత్రను వివరించారు. ఈ నెల 23 నుంచి 11 రోజులు పాటు జరుగుతాయని దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు,ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని భక్తులు పెద్ద ఎత్తున బ్రహ్మోత్సవాలలో పాల్గొని భక్తిశ్రద్ధలతో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని సందర్శించుకుంటారని ఆలయ ఈవో వెంకటరమణారెడ్డి స్టేషన్ డైరెక్టర్ మహేష్ కు తెలియజేశారు. త్వరలో జరుగబోవు బ్రహ్మోత్సవాలకు ఆయనను ఆహ్వానించారు. 11 రోజుల పాటు బ్రహ్మోత్సవాలు జరుగు తీరును ఆల్ ఇండియా రేడియో కార్యక్రమముల ద్వారా శ్రోతలకు తెలియజేస్తామని స్టేషన్ డైరెక్టర్ మహేష్ ఈ సందర్భంగా తెలిపారు. రేడియో అనౌన్సర్ రవికుమార్ రెడ్డి సమరసత సేవా ఫౌండేషన్ అన్నమయ్య జిల్లా సహసంస్కృతి ప్రముఖ్, రేడియో రంగస్థల కళాకారుడు తుమ్మల హరినాథ్ లు పాల్గొన్నారు.






# రాయచోటి ఇన్ఛార్జ్ తహసీల్దార్‌గా నరసింహ కుమార్

**రాయచోటి బ్యూరో ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** రాయచోటి ఇన్ఛార్జ్ తహసీల్దార్‌గా నరసింహ కుమార్ భాధ్యత లు చేపట్టారు. ఈయన గతంలో రాయచోటి డిప్యూటీ తహసీల్దార్, ఇన్ఛార్జ్ తహసీల్దార్, పుల్లంపేట ఇన్ఛార్జ్ తహసీల్దార్, కలెక్టరేట్ లో ఎన్నికల విభాగంలో ఆకౌంట్ సెక్షన్ లో పనిచేశారు. ప్రస్తుతం రాయచోటి తహసీల్దార్ పుల్లారెడ్డి నందలూరు కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో నరసింహకుమార్ ను నియమించారు.

# 40 గంటల శిక్షణా కార్యక్రమంలో ఆసక్తి ఉంటే దరఖాస్తు చేయండి

**కర్నూలు ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశాల మేరకు మరియు జి. కబర్ది, అధ్యక్షులు మరియు ప్రధాన జిల్లా న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారి సూచనల మేరకు 40 గంటల శిక్షణా కార్యక్రమంలో పాల్గొనేందుకు అర్హులైన సామాజిక కార్యకర్తలు, నిపుణులు/నిష్ణాతులు మరియు ఇతర నిపుణులు ఆసక్తి ఉంటే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కనీసం 15 సంవత్సరాలు వారి సంబందిత రంగాలలో అనుభవం కలిగిన, లేదా ఉన్నత స్థానాలలో పనిచేసి పదవి విరమణ పొందిన వారు, రిటైర్డ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, కర్నూలులోని మీడియేషన్ కేంద్రంలో మధ్యవర్తులుగా వ్యవహరించడానికి సుముఖంగా ఉన్నవారి నుండి కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దరఖాస్తులను ఆహ్వా నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు తమ బయోడేటా పూరించిన దరఖాస్తులను 17వ తేదీ లోగా "కార్యదర్శి, జిల్లా న్యాయ సేవధికర సంస్థ,"న్యాయ సేవ సదన్,కర్నూలు చిరునామాకు పంపగలన్నారు.

# వైద్యరోగ్య శాఖలో ఉద్యోగాల కోసం దళారులను నమ్మి మోసపోవద్దు

**కడప ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ పరిధిలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ చెప్పే దళారుల మాటలను నమ్మవద్దని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు గురువారం ఒక ప్రకటనలో ప్రజలను హెచ్చరించారు. గత సంవత్సరము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నోటిఫికేషన్ సంఖ్య 06/2023 ద్వారా ఒప్పంద ప్రాతిపదికన స్టాఫ్ నర్స్ ఉద్యోగములు భర్తీ చేయుటకు అర్హులగు అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించి, మెరిట్ లిస్టును Kadapa.ap.gov.in నందు అప్లోడ్ చేయడం జరిగినది. మెరిట్ లిస్ట్ లోని పేర్లను ఆధారంగా తీసుకుని అశోక్ కుమార్ అనే వ్యక్తి 9038108948 ఫోన్ నెంబర్ ద్వారా ఫోన్లు చేసి,9951465818 ఫోన్ పే ద్వారా డబ్బులు తీసుకుని మోసం చేస్తున్నారని అభ్యర్థులు ఫిర్యాదు చేస్తున్నారు. కావున పైన తెలిపిన ఫోన్ నెంబర్ ద్వారా గాని మరియు ఏ ఇతర ఫోన్ నెంబర్ల నుండి గాని ఉద్యోగం ఇప్పిస్తామని దళారులు ఫోన్ చేసిన వెంటనే పోలీస్ వారికి ఫిర్యాదు చేయవలెనని, అంతేకాకుండా నోటిఫికేషన్ గడువు కూడా ముగిసినదని, ఉద్యోగాల కొరకు ఎవరి మాటలు నమ్మి మోసపోకూడదని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు,

# సినిమా థియేటర్ క్యాంటీన్‌లో ఎమ్మార్పీ ధరలకే విక్రయాలు చేయాలి

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** సినిమా థియేటర్ క్యాంటీన్ లో ఎమ్మార్పీ ధరలకే విక్రయాలు చేయాలని తహసీల్దార్ గంగయ్య తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చాంబర్ నందు పట్టణంలోని సినిమా హాళ్ల యాజమనులతో ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు సమాచారం నిర్వహించారు. కొత్త సినిమాలు విడుదల అయిన సమయంలో టిక్కెట్లు అమ్మే విషయములో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సినిమా హాల్ క్యాంటీన్ నందు విక్రయించే వస్తువులు ప్రభుత్వం వారు నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని వివరించారు. ఈ విషయముల పై ఏవైనా ఫిర్యాదులు వస్తే ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు సినీ యాజమాన్యం పై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# ఉపాధి పనులు కల్పించి వలసలు నివారించండి

**• ఉపాధి హామీ సమస్యలపై మార్చి 12న చలో అసెంబ్లీ**



**పత్తికొండ ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** సుదీర్ఘ ప్రజా పోరాటాల నేపథ్యంలో పోరాడి సాధించుకున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని, వారి నిర్లక్ష్యం వల్ల గ్రామాల్లో పనులు దొరక ప్రజలు వలసలు వెళుతున్నారని, వలసల నివారణకు ఉపాధి హామీ పనులు పక్కగా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రభుత్వాల వైఖరికి నిరసనగా మార్చి 12వ తేదీ జరుగు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం పత్తికొండ పట్టణంలోని శిరిడి సాయిబాబా ప్రాంగణంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ అధ్యక్షతన గ్రామాలలో వలసలు అరికట్టాలి- ఉపాధి హామీ పనులు కల్పించాలని ఉపాధి కూలీలకు సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఉపాధి హామీ పథకం నిర్వీర్యంలో భాగంగా ఏ డేటా పథకంలో బడ్జెట్లో కోత కోస్తున్నారని, కష్టపడి పనిచేసిన కూలీలకు వేతనాలు సరిగ్గా ఇవ్వడం లేదని, రకరకాల నిబంధనల పేరుతో పెద్దలకు దాసోహం అంటూ కూలీల కడుపులో కొడుతున్నారని విమర్శించారు. ఉపాధి హామీ పథకం లక్ష్య కోట్ల కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉపాధి పని దినాల పెంపు అడిగిన వారందరికీ పని, పని చేసిన వారికి ప్లే స్లిప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని అడిగితే ప్రజలను మభ్యపెడుతూ భయపెడుతున్నారని విమర్శించారు,ఉపాధి కూలీలు పొట్టకూటికోసం ఉన్న ఊరిని వదిలి సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతూ ప్రమాదాలు జరిగి అనేకమంది మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. 50 ఏళ్ల పోరాటంతోనే ఉపాధి హామీ పథకాన్ని సాధించుకున్నామని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే సహించేది లేదని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో ఉపాధి హామీ నిధులను తగ్గిస్తూ ఉపాధి కూలీలను పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. పత్తికొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో అనేకమంది పనులు కోసం విజయవాడ, హైదరాబాద్, తమిళనాడు, కడప మహా నగరాలకు వలసలు వెళ్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల పని దినాలు కల్పించి, 500 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో ప్రమాదశాత్తు చనిపోయిన వారి కుటుంబానికి 5 లక్షలు తక్షణమే ఆ కుటుంబానికి అందించాలని అన్నారు. ఉపాధి కూలీ పనిచేసిన 15 రోజుల్లోపు వారి ఖాతాల్లోకి జమ చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో ఫీల్డ్ అసిస్టెంట్ పై అరాచకాలు, దాడులను తీవ్రంగా ఖండించారు. మార్చి 12న విజయవాడలోని వ్యవసాయ కార్మికులతో కలిసి ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం సభ ప్రాంగణం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఉపాధి కూలీలు కలిసి ఆర్డీవో సూపరింటెండెంట్ బాబుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి నారాయణ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పెద్దహుల్తి సురేంద్ర జిల్లా ఉపాధ్యక్షుడు లింగన్న, బాలకృష్ణ ,మండల అధ్యక్షుడు దస్తగిరి, సీఐటీయూ జిల్లా నాయకులు వేంకటేశ్వర రెడ్డి, సంఘం నాయకులు నరసన్న, బుజ్జులు, శిఖామణి, రంగారెడ్డి, మహబూబ్ బాషా, రంగరాజు, రంగస్వామి, లక్ష్మీకాంతం, బజారి కెపి రాముడు, అశోక్ ,సిద్దయ్య గౌడ్, వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు, మేటీలు పాల్గొన్నారు.

# పీ.ఎం.ఎఫ్.ఎం.ఈ పథకం ద్వారా 35 శాతం సబ్సిడీతో రుణాలు

**• వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు • స్వయం సహాయక సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్న ఏపీఎం**




**వేముల ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** పీ.ఎం.ఎఫ్.ఎం.ఈ (ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్) పథకం ద్వారా నిరుద్యోగులకు 35 శాతం సబ్సిడీతో కేంద్ర ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుందని వేముల మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు పేర్కొన్నారు.వేముల మండల పరిధిలోని స్థానిక వి.కొత్తపల్లి గ్రామంలో గురువారం ఉదయం గ్రామ సమైక్య కార్యవర్గ సమావేశాన్ని నాగసుధా అధ్యక్షతనలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎం ఆంజనేయులు హాజరయ్యారు.అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ... పీ.ఎం.ఎఫ్.ఎం.ఈ పథకం ద్వారా స్వయం సహాయక సంఘం సభ్యులు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ కొత్తగా ఏర్పాటు లేదా ఉన్న యూనిట్ ను మెరుగు పరచు కొనుటకు ప్రాజెక్టు విలువలో 35% సబ్సిడీ రుణాలను మంజూరు పైన అవగాహనా కల్పించారు.ఆహార పదార్థాలు ప్రాసెస్ చేయబడి ప్యాకింగ్ ద్వారా నిల్వ ఉంచదగినవి యూనిట్స్ కి రుణాలు మంజూరు చేస్తారని తెలిపారు. పప్పు దినుసులు అప్పడాల తయారీ స్నాక్స్ తయారీ,పాలను ప్రాసెస్ చేయడం ద్వారా తయారు చేయబడిన పన్నీర్ నెయ్యి, మజ్జిగ, ప్యాకింగ్ చేయబడినవి ఫ్రూట్స్ మరియు వెజిటబుల్స్ ప్రాసెస్ చేయడం ద్వారా తయారు కాబడిన ఊరగాయలు స్నాక్స్ ఫుడ్, ఆయిల్ సీడ్ ప్రాసెసింగ్ చేయడం ద్వారా గ్రౌండ్నట్ ఆయిల్,మస్టర్డ్ ఆయిల్ సోయాబీన్,సన్ ఫ్లవర్ ఆయిల్ మొదలుగునవి అన్నారు.ఫిష్ అండ్ ఫిష్ పికెల్,ఫ్రోజెన్ మీట్ డిహైడ్రేట్ మీట్ పికిల్స్ మైనర్ ఫారెస్ట్ ప్రోడక్ట్ ప్రొడ్యూస్ తేనె మొదలైనవి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ గా గుర్తించబడినవిని తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన డ్వాక్రా సంఘ సభ్యులు మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు కమ్యూనిటీ కో ఆర్డినేటర్ నాగేశ్వరి,గ్రామసమాఖ్య అసిస్టెంట్ భవాని,గ్రామ సమాఖ్య లీడర్లు డ్వాక్రా సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ అవగాహనతో మహిళలు ధైర్యంగా ముందుకు వెళ్లాలి

**• మండల మహిళా సమాఖ్యలో "జెండర్ కమిటీ" కృషి చేస్తుంది**

**• వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు**

**వేముల ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** రాజ్యాంగ అవగాహనతో మహిళలు ధైర్యంగా ముందుకు వెళ్లాలని కుమారి అన్నారు.వేముల మండల కేంద్రంలోని స్థానిక శ్రీ శక్తి భవన్ నందు గురువారం ఉదయం మండల మహిళా సమాఖ్య జెండర్ కమిటీ సభ్యుల సమావేశము నిర్వహించారు.అందులో భాగంగా ఆమె మాట్లాడుతూ...సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న వివక్షతకు చట్టం పరిధిలో చాలా పరిష్కారమార్గాలు ఉన్నాయని,రాజ్యాంగం తోనే సమాధానం అనే అవగాహనతో మహిళలు ధైర్యంగా ముందుకు వెళ్లాలని చట్టం ముందు అందరూ సమానమే అనే భారత రాజ్యాంగ కల్పించిన హక్కులు వినియోగించుకోవాలని సూచించారు.ప్రస్తుతం సమాజంలో మహిళల పట్ల గృహహింస వరకట్న వేధింపులు సైబర్ క్రైమ్స్ బాధితుల సంఖ్య పెరుగుతుందని,నిరంతరం అప్రమత్తం అవగాహనే మార్గమని సూచించారు.బాలికల ఈవ్ టీజింగ్ తగ్గుదల పట్టాలి అంటే బాలబాలికల పెంపకంలో తల్లిదండ్రులు వివక్షత చూపకూడదని సూచించారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ..సమాజంలో మానవ హక్కుల పైన మహిళా చట్టాల పైన అవగాహన పెంచుకోవాల్సిన సమయం ఆసన్నమైనదని వివరించారు.మండల మహిళా సమాఖ్య ఏపిఎం ఆంజనేయులు మాట్లాడుతూ...వేముల మండల వ్యాప్తంగా డ్వాక్రా మహిళలకు లింగ ఆధారిత వివక్షతకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం,మండలంలో మహిళల పైన జరిగే అన్యాయాలను మరియు లింగ వివక్షత కార్యక్రమాలను, బాల్య వివాహాలు నిర్మూలన,బాలకార్మికులు లేని సమాజం కోసం డ్వాక్రా సంఘంలో జెండర్ పాయింట్ పర్సన్,గ్రామ సమాఖ్య లో జెండర్ కమిటీ, మండల మహిళా సమాఖ్య లో జెండర్ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. మండల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రతి గురువారం నిర్వహించే జెండర్ రిసోర్స్ సెంటర్ కు మహిళలు సమస్యలు తెలపడం ద్వారా సమస్యకు పరిష్కారము కనుగొంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్ లు నాగేశ్వరి,జ్యోతి,జయపాల్,గంగరాజు,హరికృష్ణ మండల సమాఖ్య జెండర్ కమిటీ ప్రతినిధులు,డ్వాక్రా మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరీ అక్రమ రవాణా అరికడదాం

**• సంబంధిత గోడ పోస్టర్లను విడుదల చేసిన జాయింట్ కలెక్టర్**

**వేంపల్లె ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** వెట్టిచాకిరీని నిర్మూలిద్దాం, మానవ అక్రమ రవాణాను అరికడదామని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ పిలుపునిచ్చారు. చిత్తూరు రోప్స్ సంస్థ సహకారంతో కళామైత్రి కళా బృందం పాట మాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచేందుకు సంబంధిత గోడ పోస్టర్లను ఆమె విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ పూర్తి స్థాయిలో అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. సమాజంలో వెట్టిచాకిరీకి స్థానం లేకుండా చేయాలని కోరారు. తల్లిదండ్రులు పేదరికం వల్ల పిల్లలు బలవంతంగా వెట్టి చాకిరీలోకీ నెట్టి వేయబడుతున్నారని, ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా తల్లిదండ్రులు తమ పిల్లలను వెట్టి చాకిరీలోకీ నెట్టవద్దని సూచించారు. పిల్లల చదువుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే మానవ అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నేరానికి పాల్పడితే జీవిత ఖైదు తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చిన్నయ్య, తహసీల్దార్ హరినాథ్ రెడ్డి, ఆర్ఐ లోకేష్, సీఐ సురేష్ రెడ్డి, ఎస్సై రంగరావు, పోలీసు సిబ్బంది, కళాబృందం టీమ్ లీడర్ వేమనారాయణ, నరసింహులు, అనురాధ, లక్ష్మి, జగదీష్, బొజ్జప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండ పట్టణ వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ పునరుద్ధరణ



**ఉరవకొండ ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** వైసీపీ పార్టీ ఉరవకొండ పట్టణ కమిటీని ఆ పార్టీ నేతలు పునరుద్ధరించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి పునరుద్ధరించారు. ఈ క్రమంలో అధ్యక్షులుగా ఏడికి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా పచ్చి రవి, వేమన్నలను నియమించారు. అలాగే ప్రధాన కార్యదర్శులుగా అంగదాల అంజీని, వసుకేర మల్లికార్జున ను నియమించారు. ప్రధాన కార్యదర్శిగా కరూర్ వెంకటేష్ ను, వార్డ్ మెంబర్ శర్మస్ నియమించారు. మిగతా వారిని కమిటీ సభ్యులుగా నియమించినట్లు వశికేరి మల్లికార్జున తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. 1. అధ్యక్షులు–ఈడిగ ప్రసాద్ 2. ఉపాధ్యక్షులు–పచ్చి రవి 3. ఉపాధ్యక్షులు–వేమన్న4. ప్రధాన కార్యదర్శి–అంగడాలంజి 5. ప్రధాన కార్యదర్శి –వశికేరి మల్లికార్జున 6. ప్రధాన కార్యదర్శి –కరూర్ వెంకటేష్ 7. ప్రధాన కార్యదర్శి–శర్మాస్ వార్డ్ నెంబర్ 8. కార్యదర్శి–శ్రీనివాసులు 9. కార్యదర్శి–ఎరుకల శేఖర్ 10. కార్యదర్శి–రేణుకమ్మ 11. కార్యదర్శి–జోగి భీమన్న 12. కార్యదర్శి–రాము 13. కార్యవర్గ సభ్యులు –నాగరాజు 14. కార్యవర్గ సభ్యులు –కొత్తపల్లి చంద్రశేఖర్ 15. కార్యవర్గ సభ్యులు–బీరే శివ 16. కార్యవర్గ సభ్యులు –సోమశేఖర్ పద్మశీల 17. కార్యవర్గ సభ్యులు –చిన బీమా 18. కార్యవర్గ సభ్యులు– కూమటి రామాంజనేయులు19. కార్యవర్గ సభ్యులు – జయరాం 20. కార్యవర్గ సభ్యులు – మాల రాముని నియమించినట్లు వశికేరి మల్లికార్జున తెలిపారు



# కులం మారిన వారికి ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వద్దు

**దేవనకొండ ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** ఒక కులంలో ఉంటూ క్రైస్తవ మతంలోకి మారిన వారికి ఎస్సీ సర్టిఫికెట్లు మంజూరు చేయరాదని దేవనకొండకు చెందిన వీరభద్రి, రాముడు, రంగన్న, రాజు తదితరులు కోరారు. గురువారం వారు ఈ సందర్భంగా దేవనకొండ తాసిల్దార్ ఎం ప్రసాద్ రాజు కు వినతిపత్రం అందించారు. ఒక కులంలో ఉండి కులం మారి 2వైపుల నుండి లబ్ధి పొందుతూ, నిజమైన వారికి అన్యాయం జరుగుతుందని కులం మారిన వారి కి ఎస్సీ సర్టిఫికెట్లు మంజూరు చేయరాదని కోరారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ దళితులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దికేర మద్దమాంబ రథోత్సవంలో ఎమ్మెల్యే



**పత్తికొండ మద్దికేర 13 (తెలుగు వెలుగు):** మద్దికెర లో వెలసిన శ్రీశ్రీశ్రీ మద్దమాంబ దేవి రథోత్సవ (తిరునాల) సందర్భంగా పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యాం కుమార్ అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో పూజల అనంతరం రథోత్సవానికి పూజ నిర్వహించే టెంకాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మద్దికేర టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ రక్షణపై శిక్షణ

**- గుడ్ బాయ్ టచ్‌లపై అవగాహన**



**ఉరవకొండ ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** అనంతపురం జిల్లా విడపనకల్లు మండలం పాల్తూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం ఆడపిల్లలకు స్వీయ రక్షణ పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు సర్వమంగళమ్మ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఉరవకొండ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీదేవి పాల్గొని దిశా నిర్దేశం చేశారు. మహిళలు విద్యార్థులు లైంగిక వేధింపులకు, దాడులకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు కోరారు. ఆపత్కాలంలో 100 పోలీసులకు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. ఆపద సమయంలో ఏర్పిన్నులతో గుచ్చాలన్నారు, గోళ్ళతో రక్కడం కొరకడం చేసి తమ్ము తాము రక్షించుకోవాలన్నారు. ఎదిగిన పిల్లలను కొందరు తాకటం చేస్తున్నారని ఆరోపించారు. వాటిని వారించాలన్నారు. అసభ్యంగా ప్రవర్తించిన వారి గురించి అందుబాటులో ఉన్న తల్లిదండ్రులకు స్నేహితులకు గురువులకు సహచరులకు ఫిర్యాదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ సూపర్వైజర్ విజయ కుమారి ఐసిడిఎస్ వర్కర్ దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా మునగాల పూర్ణిమ లక్ష్మి నియామకం




**మంగళగిరి ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర మహాసభ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా మంగళగిరికి చెందిన మునగాల పూర్ణిమ లక్ష్మి ని నియమించారు.మంగళగిరి వి జె డిగ్రీ కాలేజీలో బీఎస్సీ కంప్యూటర్స్ విద్య అభ్యసిస్తున్న పూర్ణిమ లక్ష్మి జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం విద్యారంగ సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేస్తానని, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా నియమించిన రాష్ట్ర శాఖకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం, 14 ఫిబ్రవరి 2025



# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులకు లేదు

● ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ ● కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులారా ఖబర్దార్.. ● ఎంపి ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవకుండా బి.ఆర్.ఎస్.పార్టీకి ప్రజలే బుద్ధి చెప్పారు ● ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవలేమనే ఉద్దేశంతోనే బీజేపీ పార్టీతో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారు ● బీజేపీతో చేసిన రహస్య స్నేహం వల్లనే కల్వకుంట్ల కవిత గారు తీహార్ జైలు నుండి బయటకు వచ్చారు ● కాంగ్రెస్ పార్టీ మీద విషం చిమ్ముతూ మత విద్వేషాలను రెచ్చగొట్టే బీజేపీ పార్టీకి వంత పాడుతున్నారు

**ములుగు జిల్లా, ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి గానీ అర్హత కానీ బి.ఆర్.ఎస్.పార్టీకి గానీ వారి నాయకులకు గానీ లేవు అని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చారని మెగా డిఎస్సీ గ్రూప్స్ ఉద్యోగ నోటిఫికేషన్లు వేశారని, నిరుద్యోగ వ్యవస్థను రూపమపడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు నేడు ఉపాధ్యాయులు అందరూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగాలు పొందిన వారే తప్ప బి.ఆర్.ఎస్.పార్టీ ఒక్క ఉపాధ్యాయ నియామకం కూడా చేయకుండా యువత భవిష్యత్తు నిర్వీర్యం చేసిందని అన్నారు. బి.ఆర్.ఎస్.పార్టీ బీజేపీ పార్టీతో చీకటి ఒప్పందం కుదుర్చుకుని లిక్కర్ కేసులో జైలుకు వెళ్లిన కల్వకుంట్ల కవిత ని బయటికి తీసుకువచ్చారని అన్నారు మొన్న జరిగిన ఎంపి ఎన్నికల్లో ఒక్క



సీటు కూడా గెలవని బి.ఆర్.ఎస్.పార్టీ బీజేపీ పార్టీని గెలిపించాలని ప్రయత్నించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు వేసే వారందరూ విద్యావంతులు అని వారికి భవిష్యత్తు ఇచ్చింది ఏం పార్టీ అనేది వాళ్ళకి తెలుసు అని అన్నారు ఇప్పటికీ అయిన బారాస పార్టీ నాయకులు తమ స్థాయిని మరిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మానుకోవాలని హితవు పలికారు. బీజేపీ పార్టీ 2014 లో గెలిచినప్పుడు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని పది సంవత్సరాల కాలంలో ఇరవై కోట్ల ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదో తెలంగాణ సమాజానికి తెలియజేయాల్సిన పని ఉందని అన్నారు బీజేపీ పార్టీ వల్ల తెలంగాణ రాష్ట్రానికి కలిగిన ప్రయోజనం కూడా సున్నా అని అన్నారు తెలంగాణ రాష్ట్రం మీద సవితి ప్రేమ చూపిస్తున్న బీజేపీ పార్టీ అని అన్నారు కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు సున్నా నిధులు ఇచ్చి తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారు అని అన్నారు తెలంగాణ రాష్ట్రానికి రావలసిన వాటా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తుంది అని తెలంగాణ నుండి మాత్రం వాటా తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటా మాత్రం ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుస్తారని అన్నారు. బి.ఆర్.ఎస్. మరియు బీజేపీ పార్టీల లోపాయికారి ఒప్పందాలు ప్రజలకు తెలుసని త్వరలోనే బుద్ధి చెప్తారని అన్నారు

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు లో ఎస్ఐలు హనుమంతు , అనుదీప్ లు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో 500 గ్రాముల ఎండు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్దనుండి రెండు మొబైల్ ఫోన్లు, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి వారిని దర్యాప్తు నిమిత్తం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్ జ్యోతి, శివకాంత్, రాజేష్ తదితులు పాల్గోన్నారు.

## గైర్హాజరైన సిబ్బందికి మరోసారి శిక్షణ: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** ఈ నెల 27న జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల విధి విధానాల పట్ల ఎన్నికల సిబ్బందికి శిక్షణ,అవగాహన తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణాకార్యక్రమాలకు హాజరు కాని సిబ్బందికి మరొఅవకాశం కల్పిస్తూ శిక్షణా తరగతులు నిర్వహిస్తామని జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే మొదటి విడత సిబ్బంది కి శిక్షణా తరగతులు పూర్తీ అయ్యాయని అన్నారు. ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ కూలర్ అందచేత



**నర్సంపేట,ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** తమ తండ్రి చెన్నారావుపేట వాస్తవ్యులు గాదెగోని సదయ్య గౌడ్ జ్ఞాపకార్థం జెడ్పిహెచ్ఎస్ బాలుర నర్సంపేట పాఠశాలకు, వారి కుమారుడు గాదెగొని రాజు గౌడ్ సంధ్య మరియు మనువలు వైభవ్ శ్రీనివాస్ గౌడ్- వైష్ణవ్ శ్రీరామ్ గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిహెచ్ఎం కొర్ర సారయ్యకి 25000 విలువగల వాటర్ కూలర్ ని అందజేశారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ మా నాన్న మాకు మార్గదర్శకులు అని ఉపాధ్యాయులను గౌరవించి చక్కగా చదువుకోవాలని మా నాన్న మా కోసం ఎంతో కష్టపడ్డారని వారి జ్ఞాపకార్థం పాఠశాలకు వాటర్ కూలర్ అందజేశానన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి గొప్పవారు అయి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. మరియు రాజు గౌడ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వారి చిన్న కుమారుడు చిరంజీవి విక్రమ్ నవీన్ గణేష్ ఉపాధ్యాయులు రమేష్ కుమార్ రమేష్ ముదురు రమేష్ రవికుమార్ గోపాల్ రావు బిక్షపతి బుచ్చి రాములు అభిదాత బసమ్ శైలజ బాలశర్వాణి వీరస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా 8వ హనుమాన్ వార్షికోత్సవం

- పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది



**ఖానాపూరం, ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** ఖానాపురం మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన 8వ వార్షికోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ విగ్రహ దాత కొంతం శ్రీనివాస్ రెడ్డి - అరుణ దంపతులను అభినందించిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ ఛైర్మెన్ రామస్వామి నాయక్,మండల పార్టీ అధ్యక్షులు వెంకట నర్సయ్య, మాజీ ఎంపీపీ ప్రకాష్ రావు , మాజీ జెడ్పిటిసి, స్వప్న, శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్లు,ఎంపిటిసి లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మోడీ, కేంద్ర మంత్రి బండి చిత్రపటాలకు బిజెపి నాయకుల పాలాభిషేకం





**గంగాధర, ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఉప్పర మల్యాల గ్రామ ప్రజల చీరకాల వాంచ అయిన కురిక్యాల నుండి బావుపేట ఆసిఫ్ నగర్ ఉన్న సింగిల్ లైన్ రోడ్డు నీవు ఉన్న సమస్యలను గుర్తించి దీని డబుల్ లైన్ రోడ్డు మంజూర. చేసి 15 గ్రామల ప్రజల యొక్క సమస్యను గుర్తించి డబుల్ లైన్ రోడ్డు వేస్తున్నందుకు గాను ఈరోజు ఉప్పర మల్యాల గ్రామంలో బిజెపి గంగాధర మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలుపుతూ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావన్ కుమార్ జిల్లా కోశాధికారి వైద రామానుజన్ ముఖ్యఅతులు హాజరై మాట్లాడుతూ కురుక్యాల నుండి బావు పేట వరకు దాదాపు 25 కోట్ల నిధులు మంజూరు చేయించి డబుల్ లైన్ రోడ్డును వేయిస్తూ. 15 గ్రామాల ప్రజల యొక్క సమస్యను తీరుస్తున్న మా గ్రామాల అభివృద్ధి ప్రదాత కేంద్ర మంత్రివర్యులు ఎంపీ బండి సంజయ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మండలా అధ్యక్షులు కోళ్ల అశోక్, మాజీ ఉప సర్పంచ్ నూతన నరసింహారెడ్డి,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి శశిధర్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, మోతి శ్రీహరి రెడ్డి, ఆల విజయేందర్ రెడ్డి, రేండ్ల శ్రీనివాస్, వోడ్నాల రాజు, గుండారపు మధు, ఆకుల మనోహర్, ఆళ్ల కర్ణాకర్, అమ్మిశెట్టి రవి, శ్రీనివాస్, గోగుల రాజు, కొప్పుల నాగరాజు, రవి, మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల, టీచర్స్ ఎన్నికలలో బిజెపి విజయం ఖాయం



**గంగాధర, ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు గంగాధర మండలం మధుర నగర్ లో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి వైద రామానుజన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ సన్నాక సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి కోశాధికారి, కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి శాంత కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి,రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప,అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గ్రాడ్యుయే ఎమ్మెల్సీ,టీచర్స్ ఎన్నికల సన్నాక సమావేశంలో ఈరోజు ముఖ్య అతిథులు మాట్లాడుతూ.నీరుద్యోగ,యువతీ,యువకులు మరియు ఉద్యోగులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన సి అంజి రెడ్డి ని, మల్క కొమరయ్య విజయం కోసం స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ,టీచర్ ఎన్నికల్లో అంజి రెడ్డి గారినీ, మల్కా కొమురయ్య గారిని గారి విజయం నల్లేరుపై నడికే అని బిజెపి కార్యకర్త,నాయకులకు ప్రతి ఒక్కరు గెలుపు కోసం కృషి చేయాలని.కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్లని నిరుద్యోగులను,317 జీవో ద్వారా ఉద్యోగులను మోసం చేసినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ,టిఆర్ఎస్ పార్టీమోసం చేసిందని అన్నారు. నియోజకవర్గంలో పట్టభద్రులైనటువంటి నిరుద్యోగ యువతీ యువకులకు స్కేల్ డెవలప్మెంట్ సెంటర్స్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం తన ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని ఈ సందర్భంగా అన్నారు, నిరుద్యోగ యువతీ యువకులు పట్టభద్రయినటువంటి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పి ఈ ఎన్నికలలో బిజెపి పార్టీకి మద్దతు తెలిపాలని పిలుపునివ్వడం జరిగింది, అధికార ప్రతినిధి సంగప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్, ఎమ్మెల్సీ టీచర్ ఎమ్మెల్సీ చొప్పదండి నియోజకవర్గం ప్రబారి రవి ప్రభాకర్, అసెంబ్లీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనా రాయణ, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్సీ టీచర్స్ ఇంచార్జి కర్నే ప్రభాకర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, ఆరు మండలాల అధ్యక్షులు, గ్రాడ్యుయేట్స్ మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇన్చార్జిల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ ఇన్చార్జిల్ మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం

● బిఆర్యస్ నాయకుల సమాచారం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** ఈనెల 19వ తేదీన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ అధినేత కె. చంద్రశేఖర్ రావు నిర్ణయించి,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఆదేశాలు జారి చేశారు.కే సి ఆర్ ఆదేశాల మేరకు ఈనెల 19వ తేదీన మధ్యాహ్నం 1 గంట నుండి హైదరాబాద్ లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో విస్తృత స్థాయి సమావేశం జరగనున్నది. కేసీఆర్ అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత మరియు మాజీ ఎంపీలు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, మాజీ కార్పోరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డిసిసిబి, డిసిఎంఎస్ అధ్యక్షులు... పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్లతో కూడిన విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించనున్నామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలియజేశారు. ఈ నెల 19 న నిర్వహించే ప్రత్యేక సమావేశంలో, బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు కావస్తున్న నేపథ్యంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం తదితర నిర్మాణాత్మక అంశాలపై విస్తృతస్థాయిలో చర్చించనున్నామని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల మీద ప్రధానంగా చర్చ జరగన్నది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు అనుగుణంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణపై సమగ్ర చర్చ జరగనున్నది.ప్రభుత్వం ఇచ్చిన హామీలను సాధించుకుంటూ, తమ హక్కులను తాము కాపాడుకునే దిశగా రాష్ట్ర ప్రజలను చైతన్యం చేసేందుకు పార్టీ నాయకత్వం కార్యకర్తలు శ్రేణులు అనుసరించాల్సిన వ్యూహాలు విధానాలపై ఈ విస్తృతస్థాయి సమీక్షా సమావేశంలో చర్చించనున్నారని కేటీఆర్ తెలిపారు. సమగ్ర చర్చ జరిపి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే కీలక సమావేశం కాబట్టి ఆహ్వానితులందరూ ఖచ్చితంగా హాజరు కావాలని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ‘బాల్య వివాహాల రహిత భారత్’ కోసం పాటుపడాలి

● బాల్య వివాహ రహిత మండలంగా తీర్చిదిద్దుదాం
● జీవన్ ఆధార్ సొసైటీ డైరెక్టర్ సక్రు బాయి



**బయ్యారం, ఫిబ్రవరి 13 (తెలుగు వెలుగు):** బయ్యారం బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో గురువారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవన్ ఆధార్ సొసైటీ డైరెక్టర్ సక్రు బాయి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలికలకు,21 సంవత్సరాల లోపు బాలురకు వివాహం చేయటం చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహం జరిపించినా లేదా పాల్గొన్న ఏ వ్యక్తికైనా రెండు సంవత్సరాల కారాగార శిక్ష ,లక్ష రూపాయలు వరకు జరిమానా ఉంటుందని అన్నారు.బాల్య వివాహాలు ఆపటానికి సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 18001027222 లేదా1098 సమాచారం అందించాలని, తల్లిదండ్రులు, సంరక్షకులు, బందువులు,పెళ్లి పెద్దలు, పూజారులు,పాస్టర్లు,ఫాదర్లు, ఖాజీలు,ఏ ఇతర వ్యక్తులైనా బాల్య వివాహాన్ని జరిపించినా.. షామియానా, బ్యాండ్ మేళం, ఫోటో, వీడియో గ్రాఫర్లు,కళ్యాణ మండపం యాజమానులు, వడ్డించే వారు, వివాహ సమయంలో సేవలను అందించే వారు ఎవరైనా బాల్య వివాహానికి సహకరించినట్లైతే వారిపై చట్టపరంగా శిక్ష ఉంటుందని వివరించారు. పాఠశాలలోని బాలికలకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్ గురించి వివరిస్తూ బాల్య వివాహ రహిత గ్రామం, మండలం దిశగా మనం అందరం కలిసికట్టుగా పని చేయాలని, బాల్య వివాహాల రహిత భారతదేశం కోసం పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# ఉచిత పథకాలపై కనువిప్పు కలిగేనా ?



ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరిక, ప్రజలకు ముఖ్యంగా రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలతో ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసి, వడ్డీలు కట్టలేక, జీతాలు చెల్లించలేక, కనీసం ఓ రోడ్డు కూడా సక్రమంగా వేయలేక చతికిల పడుతున్నాయి. దీనికితోడు ప్రభుత్వాలు కూడా దుబారా తగ్గించుకోవాలి. ఈ విషయంలో జాతీయస్థాయి చర్చ సాగాలి. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తున్నారు. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించింది. ఇది పాటిస్తారా లేదా అన్నది చూడాలి. అయితే ఇలా ఎంతకాలం ఇస్తారన్నది ప్రజలు కూడా ఆలోచన చేయాలి. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ , ఉచితంగా బస్సు ప్రయాణం.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాలుగా ప్రజలు తమను తాము రాజకీయ నాయకులకు ఓట్లుగా అమ్ముకోబడుతున్నారు. ఇది ప్రజలకు మంచిది కాదు. రాజకీయ నాయకులు ఉచిత పథకాలను నిలదీయగలగాలి. రాజ్యాంగ పరంగా ఇలాంటి వాటిపైనా ఆంక్షలు ఉండాలి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఉచిత పథకాల పందేరాన్ని ఆపాలి. సంక్షేమం పేరుతో ప్రజలను చేష్టలుడిగేలా చేయడం సరికాదు. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవాలి. ప్రజలకు స్వీట్ల మాదిరి ఉచితాలను పంచిపెడుతూ పోతే ఆధునిక భారత దేశం అంధకార యుగంలోకి జారిపోతుందని గతంలో ఓమారు ప్రధాని మోడీ సెలవిచ్చారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్‌ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేం అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2022 జూలై 16న యూపీలో బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభిస్తూ హెచ్చరించారు. ఆనాడు దీనిని అనేకులు విమర్శించారు. మోడీకి సంక్షేమం పట్ల శ్రద్ధ లేదన్నారు. అయితే మోడీ ఇలా చెప్పినప్పుడు పాటించివుంటే బాగుండేది. కానీ ఆ తర్వాత ఏడాదే మధ్యప్రదేశ్‌లో లాడ్లీ బెహనా పథకం క్రింద మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ. 3వేల వరకు పెంచుతామని బీజేపీ ప్రకటించింది. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథకాన్నే ప్రకటించారు. మధ్యప్రదేశ్‌లోనే కాదు, ఆ తర్వాత ప్రతి రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఉచితాల మీద ఉచితాలను ప్రకటిస్తూ ఎన్నికల్లో ప్రయోజనం పొందింది. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కనీవినీ ఎరుగని స్థాయిలో ఉచితాల హామీలను ప్రకటించింది. దీన్నిబట్టి చూస్తే మోడీయేనా ఉచితాలను వ్యతిరేకించింది అని ఆశ్చర్యం కలుగక మానదు. ఉచిత పథకాలు వద్దనుకున్నప్పుడు అందుకు కార్యాచరణ చేయాలి. ప్రజలను ఉచిత ఊబిలో పడకుండా చేయాలి. అభివృద్ధితో వారిని ముందుకు తీసుకుని వెళ్లాలి. ఉచిత పథకాల సంస్కృతి కారణంగా దేశ, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఖజానాపై విపరీతంగా భారం పడుతుందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇది తెలిసినా ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను ప్రకటించేందుకు వెనుకాడడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 43 ఏళ్ల క్రితం ప్రారంభం అయిన కిలో రెండు రూపాయాల బియ్యం పథకాన్ని ఇప్పుడు కిలో రూపాయికే ఇవ్వడం వెనక సామాజిక ఉద్ధరణ, పేదరిక నిర్మూలనకన్నా ఓట్ల బేరమే దాగివుంది. కిలో బియ్యం పథకం పెద్ద మాఫియాగా మారినా విజినరీ చంద్రబాబు చర్యలు తీసుకోవడం లేదు. ఉచితాలను సమర్థంగా అమలు చేస్తే అధికారంలోకి తప్పకుండా రాగలం అన్న నమ్మకంతో ఆమ్ ఆద్మీ పార్టీ రాజకీయ మొదలు పెట్టింది. మంచినీరు, విద్యుత్, ఆరోగ్యం, విద్య, మహిళలకు బస్సు ప్రయాణం, వృద్ధులకు తీర్థ యాత్ర.. ఇలా ప్రతి రంగంలోనూ ఉచితాలను ప్రవేశపెట్టి అమలు చేయడం ద్వారా 2013 నుంచి ఇప్పటి వరకూ ఆప్‌కు ఎన్నికల్లో తిరుగులేకుండా పోయింది. అంతకు మించి బిజెపి హామీలు ఇవ్వడంతో ఇప్పుడు ఢిల్లీలో కొట్టుకు పోయింది. ఎపిలో జగన్ సర్కార్ అన్నీ ఉచితాలే ప్రకటించింది. ప్రతిరోజూ ఏదో రూపంలో బటన్ నొక్కడమే పనిగా పెట్టుకున్నారు. అయినా ప్రజా తీర్పులో కొట్టుకు పోయారు. అయనేమీ నష్టపోలేదు. ఎపిని 7 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. తెలంగాణలో కెసిఆర్ కూడా దాదాపు ఇలాగే పథకాలు ప్రకటించి తనకు తిరుగులేదని నిరూపించుకున్నారు. ఆయనా కొట్టుకుపోయారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఉచిత బస్సు మొదలు అనేక పథకాలను కొనసాగి స్తోంది. ఆదాయం వడ్డీలకే సరిపోవడం లేదని రేవంత్ ప్రభుత్వం వాపోతోంది. అయినా సమీక్షించుకునే ధైర్యం చేయడం లేదు. నగదు బదిలీల వల్ల ప్రజల వినియోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది. అయిత నిరుత్పాదక వ్యయం వల్ల జరిగే నష్టాలు అన్నీ ఇన్నీ కావు. ప్రజలకు చేతినిండా పని కల్పించలేని ప్రభుత్వాల అసమర్థత వల్ల ఆర్థిక వ్యవస్థకు ఎంత మేరకు నష్టం జరుగుతుందో, దాని వల్ల సమాజంలో జరిగే నష్టాలు ఎన్నో కూడా ఊహించవచ్చు. కొందరికి లభించే ఉచితాల కోసం జిఎస్టీ లాంటి పన్నుల రూపంలో మరికొందరు చెల్లించాల్సి వస్తుంది. వేలకోట్లు బ్యాంకులకు అప్పులు బాకీపడిన, విదేశాలకు పరారైన, కోట్ల రూపాయలు పన్నులు ఎగ్గొట్టిన, రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చిన సంపన్నులు మాత్రం ఈ ఉచితాలను భరించడం లేదన్నది మాత్రం వాస్తవం. ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ.. వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలే తప్ప సోమరులను కాదన్న రీతిలో వ్యాఖ్యానించింది. ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా అయినా ప్రధాని మోడీ ఉచిత పథకాలకు అడ్డుకట్ట వేసేలా ముందుకు రావాలి. ఎక్కడో ఒకచోట్ దీనికి ముగింపు పలికితే మంచిది.

## ఢిల్లీలో కేజ్రీవాల్ ఉచిత హామీల చిట్టా అబ్బో..

- అంతకు మించి అన్నట్లు బిజెపి హామీల చిట్టా
- అధికారంకోసం ఎంతకైనా తెగిస్తారని గుర్తించాలి
- ఖజానాను దివాళా తీసేలా సిఎంల పాలన



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి13:** ఢిల్లీ సిఎంగా ఉన్న సమయంలో కేజ్రీవాల్‌ఉచిత పథకాల పేరుతో పంపదేరం సాగించారు. అందుకే తనకు తిరుగులేదని నిరూపించారు. పంజాబ్‌లో కూడా ఇదే ఎత్తుగడతో అధికారం దక్కించుకున్నారు. తనకు తిరుగులేదనుకున్న కేజ్రీవాల్ తన ఇంటిని అద్దాలమేడగా తీర్చి దిద్దుకున్నారు. తనకు తిరుగు లేదని, బటన్ నొక్కడం వల్ల ప్రజలంతా తనకే ఓటేస్తారని ఎపిలో జగన్ కూడా నమ్మారు. అందుకే విశాఖ రుషికొండలో అత్యాధునిక సౌధాలు నిర్మించుకున్నారు. మళ్లీ తానే సిఎంను అవుతానని, విశాఖ నుంచి పాలిస్తానని ప్రకటించుకున్నారు. ప్రజలు ఓడించారు.. లేకుంటే ఎపి మరింత దోపిడీకి గుర్యేది. తెలంగాణలో కూడా ఇలాగే కెసిఆర్ ఓడిపోయి ఫామ్‌హౌజ్÷–కే పరిమితం అయ్యారు. ఉచిత పథకాలతో ప్రజలనుమచ్చిక చేసుకుని, అభివృద్ధిని అటకెక్కించిన ఈ ముగ్గురు నేతలు వరుసగా పరాజయం పొందారు. ఈ ముగ్గురి దారి ఒకటేనని ఇప్పుడు అర్థం చేసుకోవచ్చు. ముగ్గురూ అధికారం కోసం అనేక పథకాలు ప్రకటించారు. అభివృద్దిని దారి మళ్లించారు. ప్రజలను నమ్మించి నట్టే ముంచారనడం లో సందేహం లేదు. వీరి కారణంగా ఆయా రాష్ట్రాలు దివాళా తీసాయి. ఇకపోతే ఢిల్లీ బడ్జెట్ రూ. 76 వేల కోట్లు అయితే ,అందులో దాదాపు రూ. 15వేల కోట్లకు పైగా ఉచితాలకు, సబ్సిడీలకే ఖర్చవుతుందని, రూ. 8,159 కోట్ల మేరకు బడ్జెట్ లోటు ఏర్పడుతుందని లెక్కలు తేలాయి. పెద్ద ఎత్తున అప్పులు చేయక తప్పదని తెలిసి కూడా కేజీవ్రాల్ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రజలకు అనేక హామీలను కురిపించారు. జాతీయ చిన్నపొదుపు మొత్తాల నిధి నుంచి కూడా ఆప్ ప్రభుత్వం అప్పులు చేసి రోజువారీ ఖర్చులను భరించాల్సి వచ్చింది. మహిళలకు ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన క్రింద నెలకు రూ. 2100 చొప్పున నగదు బదిలీ చేస్తామని, ఆలయాలు, గురుద్వారాల్లో పూజారులకు నెలకు రూ. 18వేల చొప్పున గౌరవ వేతనం చెల్లిస్తామని, ఆటోడ్రైవర్లకు, వారి కుటుంబ సభ్యులకు కూడా బీమా, వివాహాలు, స్కూలు యూనిఫారంల రూపంలో ఆర్థిక సహాయం అందిస్తామని, ఢిల్లీలో అద్దె గృహాలలో ఉన్న వారందరికీ ఉచిత విద్యుత్, నీరు సరఫరా చేస్తామని మొన్నటి ఎన్నికల్లో ఆప్ అధినేత కేజ్రీవాల్ హామీలు ప్రకటించారంటే.. ఆయన అధికార కండూతి ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కేజీవ్రాల్ కంటే ఒక అడుగు ముందుకు వేసి మహిళలకు రూ. 2500 చొప్పున నెలకు చెల్లిస్తామని, గర్భిణీ స్త్రీలకు రూ. 21వేలతో పాటు ఆరు పోషకాహార కిట్లను పంచిపెడ్తామని బీజేపీ ప్రకటించింది. ఢిల్లీ మాత్రమే కాదు, ఇప్పుడు యావద్దేశమూ ఉచితాల బాటలో పయనిస్తోంది. 2024–25లో 9 రాష్ట్రాలు మహిళలకు నగదు బదిలీ క్రింద రూ. లక్ష కోట్లు ఖర్చు పెట్టాయని చట్టసభల పనితీరును అధ్యయనం చేసే పీఆర్‌ఎస్ పరిశోధనా సంస్థ వెల్లడించింది. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కో రాష్ట్రం ఒక్కో విధంగా ఉచితాలతో సాగుతున్నాయి. రాష్ట్రం ఏమైనా ఫర్వాలేదన్న ధోరణిలో అధికారమే అంతిమ లక్ష్యంగా పార్టీలు ఎజెండాలు ప్రకటించుకుంటున్నాయి. కేంద్ర ఆర్థిక పరిస్థితి కూడా అంత సవ్యంగా ఏమీ లేదు. ఈ ఆర్థిక సంవత్సరాంతా నికి మార్కెట్ అప్పులతో సహా కేంద్రం అప్పులు రూ. 185 లక్షల కోట్లకు చేరుకోబోతున్నాయి. జీడీపీలో 56.8 శాతం దేశం అప్పులే ఉన్నాయి. ప్రతి ఏడాదీ రూ. 30 లక్షల కోట్లు ప్రభుత్వం అదనంగా అప్పులు చేయాల్సి వస్తున్నది. రాష్ట్రల పరిస్థితి కూడా ఇంతకంటే దారుణంగా ఉన్నది. ఎన్నికల్లో గెలిచేందుకు రకరకాల ఉచితాలను ప్రకటించిన ప్రభుత్వాలు వాటిని అమలు చేయడం కోసం నానా కష్టాలు పడాల్సి వస్తోంది. దేశం సంపదలో 40 శాతం పైగా కేవలం ఒక శాతం సంపన్నులు కబళించినట్లు లెక్కలు చెబుతున్నాయి. కార్పొరేట్లకు, సంపన్నులకు రుణాలను రద్దు చేయడం, భారీ ప్యాకేజీని ప్రకటించడం, కొంతమంది సంపన్నులకు అనుకూలంగా విధానాలను రూపొందించడాన్ని మానుకోవాలి. నిజానికి ఉచితాలను అమలు చేస్తున్న పార్టీలు రాజకీయ ప్రయోజనాలు పొందేందుకు పన్నుల రూపంలో తిరిగి ప్రజల జేబులు కొడుతున్నాయి. ఈ దుర్మార్గాన్ని సామాన్యులు, మధ్యతరగతి వర్గాలు ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. ఉచితాల వల్ల జరిగే భారీ వ్యయాన్ని భరించేందుకు ఆర్థిక లోటు లక్ష్యాలను, పెట్టుబడి, రెవిన్యూ వ్యయాలను, మౌలిక సదుపాయాల కు పెట్టే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం సవరించాల్సి వస్తోంది. సబ్సిడీల వల్ల కొన్ని సందర్భాల్లో పెట్టిన ఖర్చు తిరిగి వస్తుంది. కాని ఉచితాలు ఎప్పటికీ తిరిగి రావు. ఆరోగ్యం, విద్య, ప్రభుత్వ సేవలు అందించడాన్ని అభివృద్ధికి ససూచికలుగా చూడాలి. ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యవంతం కావడానికి తోడ్పడతాయి. సంక్షేమ వ్యయం, సబ్సిడీలు, ఉచితాలకూ మధ్య సరిహద్దులు రోజురోజుకూ చెరిగిపోతున్నాయి. సమాజంలో అట్టడుగు వర్గాలకు చేయూత నిచ్చేందుకు, విద్యను, నైపుణ్యాన్ని పెంపొందించేందుకు, ఆరోగ్య సంరక్షణ కల్పించేందుకు మాత్రమే సహాయం చేయాలన్న నిబంధనను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. అందుకే ఎంతకాలం హేతుబద్ధత లేకుండా ఈ ఉచితాలను కొనసాగిస్తారని సుప్రీంకోర్టు కూడా ప్రశ్నించింది. జమిలి ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి వంటివి వల్లిస్తున్న బీజేపీ ముందుగా ఇలాంటి ఉచతి పథకాల నిరోధనానికి చర్యలు తీసుకోవాలి.

## గిరిజన జాతరలో బంగారమే నైవేద్యం



- బెల్లంతో అమ్మవారికిమొక్కులు
- మేడారం జాతరలో ఇదే ప్రత్యేకత

**వరంగల్,ఫిబ్రవరి13:** మేడారం జాతరలో బెల్లాన్నే బంగారంగా పిలుస్తారు. సమ్మక్క సారలమ్మ గద్దెల నుంచి కనీసం చిటికెడు బెల్లాన్నైనా ప్రసాదంగా తెచ్చుకోవాలని భక్తులు పోటీ పడుతుంటారు. ఎక్కడైనా దేవుళ్లకు నైవేద్యంగా పండ్లు, పదార్థాలను పెడుతుంటారు. బంగారాన్ని నైవేద్యంగా స్వీకరించే ఏకైక జాతర మేడారం మాత్రమే. వీటితో పాటు సమ్మక్క సారలమ్మలకు చీర, గాజులు, పసుపు కుంకుమలు చెల్లించి చల్లగ చూడమని వేడుకుంటారు.పూర్వం గిరిజనులు మాత్రమే జరుపుకునే ఈ జాతరకు ఇప్పుడు కోట్లాదిగా భక్తులు వస్తున్నారు. అయితే, జాతరకు వెళ్లేదారిలో దప్పిక, నీరసం రాకుండా బలవర్ధకమైన బెల్లాన్ని తమ వెంట తీసుకువెళ్లేవారు. గిరిజనులు ఎంతో ఇష్టంగా తీసుకునే బెల్లాన్నే అమ్మవార్లకు కూడా నైవేద్యంగా సమర్పించేవారు. వారు భక్తి శ్రద్ధలతో సమర్పించే ఈ నైవేద్యమే ఆ వనదేవతలకు బంగారంతో సమానంగా భావిస్తారని విశ్వశిస్తారు. బెల్లానికి అడవి బిడ్డలు ఎంతో ప్రాధాన్యాన్నిస్తారు. అమ్మవార్లకు సమర్పించేది కాబట్టి దీనినే కాలక్రమేణా బంగారంగా పిలువడం మొదలైందని చెప్తారు. ÷ూకతీయుల కాలం నుంచే అమ్మవార్లకు ఇక్కడ బెల్లం సమర్పించడం జరుగుతుంది. పూర్వం చాలా దూరం నుంచి భక్తులు ప్రయాణించి ఎడ్ల బండ్ల మీదకెళ్లి వచ్చి అమ్మవార్ల దగ్గరికి చేరుకునేవారట. ఇక్కడే వారం లేదా పది రోజులు ఉండేవారట. ఆకలి వేసినప్పుడు త్వరగా శక్తిని అందించే బెల్లం పానకంతో తయారు చేసే ఆహారాన్ని తీసుకునేవారట. అందుకే అది అప్పటినుంచి చాలా విలువైనదిగా భావించి.. సమ్మక్క–సారలక్కకు సమర్పించడం ప్రారంభమైందని స్థానికులు చెబుతారు.రెండేళ్లకోమారు జాతర జరిగితే..ఏడాదికోమారు మినీ జాతర సాగుతుంది. అతిపెద్ద ఆదివాసీ జాతర మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతర మళ్లీ మొదలైంది. వన దేవతల దర్శనం కోసం రాష్ట్రవ్యాప్తంగా భక్తులు మినీ మేడారం జాతరకు బయలుదేరి వెళ్తున్నారు. చల్లని తల్లులకు బంగారాన్ని గుట్టలుగా పోగుచేసి మొక్కులు తీర్చుకుంటున్నారు. పూర్వం గిరిజనులు మాత్రమే జరుపుకునే ఈ పండుగకు ఇప్పుడు ఎన్నో రాష్ట్రాల నుంచి భక్తులు వస్తున్నారు. వచ్చిన వారంతా అమ్మవార్లకు బంగారాన్ని సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# నేనేంటో చూపిస్తా..

- సెంచరీ చేసినా కూడా జట్టులో చోటు కోల్పోయా
- వెటరన్ బ్యాటర్ అజంక్య రహానే

భారత క్రికెట్ లో ఎప్పటికప్పుడు బాగా ఆడుతూ ఉంటేనే జట్టులో చోటు ఉంటుంది.. వరుస వైఫల్యాలతో ఇబ్బంది పడితే మాత్రం కొంతవరకూ చూసి తర్వాత పక్కన పెట్టేస్తారు. కానీ ఒక్కోసారి పోటీతత్వం ఎక్కువగా ఉంటే బాగా ఆడినా కూడా జట్టులో చోటు ఉండదు.. ప్రస్తుతం ఇలాంటి పరిస్థితే ఎదుర్కొంటున్నాడు వెటరన్ బ్యాటర్ అజంక్య రహానే%ొా% తాజాగా గతంలో తనకు ఎదురైన కొన్ని ఇబ్బందులను ఓపెన్ గా చెప్పేశాడు. ఎంత బాగా ఆడినా కూడా జట్టులో నుంచి పీకేస్తారన్నాడు. రహానే చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారాయి. టీమిండియాలో నిలకడకు మారుపేరైన రహానే ఒక్కసారిగా జట్టుకు దూరమయ్యాడు. ఆస్ట్రేలియా పర్యటనలో స్టాండిన్ కెప్టెన్‌గా వ్యవహరించి జట్టుకు విజయాన్ని కూడా అందించాడు. అయితే తాను జట్టుకు దూరమవడంపై రహానే సంచలన వ్యాఖ్యలు చేశాడు. 2023 డబ్ల్యూటీసీ ఫైనల్‌లో సెంచరీ చేసినా కూడా జట్టులో చోటు కోల్పోయానని చెప్పాడు. అలా ఎందుకు జరిగిందో తనకు ఇప్పటికీ అర్థం కావడం లేదన్నాడు. జట్టు ఎంపిక అనేది తన చేతుల్లో లేదని, అదంతా సెలక్టర్ల పని అంటూ చెప్పుకొచ్చాడు. తాను మాత్రం బాగానే ఆడానని అనుకుంటున్నట్టు సెలక్టర్లకు చురకలు అంటించాడు. జాతీయ జట్టులో అవకాశం కోల్పోయినప్పుడు దేశవాళీ క్రికెట్ తనను ఆదరించిందన్నాడు. కాబట్టి దాని కోసం ఏం చేయడానికైనా సిద్ధమేనని స్పష్టం చేశాడు. ప్రస్తుతం రహానే రంజీ ట్రోఫీలో ముంబైకి సారథ్యం వహిస్తున్నాడు. ఇప్పటి వరకు 10 మ్యాచ్‌లు ఆడి ఒక సెంచరీ చేసి జట్టును సెమీస్‌కు చేర్చాడు. మూడుసార్లు 90కిపైగా, ఒకసారి 80కిపైగా పరుగులు చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో తన బ్యాటింగ్‌పై సంతృప్తికరంగానే ఉన్నానని, ముస్తాక్ అలీ ట్రోఫీతోపాటు రంజీల్లోనూ పరుగులు సాధించడం ఆనందంగా ఉందని చెప్పుకొచ్చాడు. తనలో ఇంకా చాలా క్రికెట్ మిగిలి ఉందని, ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌కు ఇంకా సమయం ఉంది




కాబట్టి ఏమైనా జరగొచ్చన్నాడు. ఇప్పటికైతే రంజీ ట్రోఫీ సెమీస్‌పైనే దృష్టి సారించినట్టు వివరించాడు. రెడ్ బాల్ క్రికెట్ లో రహానేకు అద్భుతమైన బ్యాటర్ గా పేరుంది. క్లిష్ట సమయంలో ప్రత్యర్థి బౌలర్లకు కొరకరాని కొయ్యలాగా మారిన సందర్భాలు చాలానే ఉన్నాయి. క్రీజులో ఒక్కసారి కుదురుకున్నాడంటే రహానేను ఔట్ చేయడం ప్రత్యర్థి బౌలర్లకు తలనొప్పిగా మారేది. అలాంటి రహానే అవసరం ప్రస్తుతం టీమిండియాకు ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే ప్రస్తుతం జట్టులో ఉన్న యువ, సీనియర్ ఆటగాళు టెస్టుల్లో నిలకడగా రాణించలేకపోతున్నారు. టీ ట్వంటీలకు బాగా అలవాటు పడి టెస్టుల్లో ఓపిగ్గా ఆడలేకపోతున్నారు. ఐపీఎల్ తర్వాత ఇంగ్లాండ్ టూర్ కు వెళ్ళనున్న భారత జట్టు అక్కడ ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ కోసం రహానే లాంటి అనుభవజ్ఞుడైన ప్లేయర్ ఖచ్చితంగా టీమిండియాకు అవసరమని ఫ్యాన్స్ చెబుతున్నారు. మరి సెలక్టర్లు రహానేను పరిగణలోకి తీసుకుంటారో లేదో చూడాలి.

# భారత క్రికెటర్ గిల్ రికార్డుల మోత

అహ్మదాబాద్ క్రికెట్ స్టేడియం భారత స్టార్ బ్యాటర్ శుభమన్ గిల్ కు హోంగ్రౌండ్ లా మారిపోయింది. టెస్ట్ , వన్డే, ఐపీఎల్%ొా% ఇలా అన్ని ఫార్మాట్లలోనూ ఇక్కడ గిల్ పరుగుల వరద పారించాడు. తాజాగా ఇంగ్లాండ్ తో జరిగిన మూడో వన్డేలోనూ గిల్ సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. 95 బంతుల్లో 14 ఫోర్లు, 2 సిక్స్ ల సాయంతో సెంచరీ బాదాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు సూపర్ ఫామ్ తో దూసుకెళుతున్నాడు. తొలి రెండు వన్డేల్లో హాఫ్ సెంచరీలతో సత్తాచాటిన గిల్.. ఇప్పుడు అహ్మదాబాద్ వేదికగా అద్భుతమైన శతకంతో మెరిశాడు. ఒకే వేదికపై వన్డే, టెస్టు, టీ20 ఫార్మాట్లలో శతకం బాదిన క్రికెటర్ల జాబితాలో గిల్ ఐదో ఆటగాడిగా నిలిచాడు. అంతకుముందు డుప్లెసిస్ వాండరర్స్ స్టేడియంలోనూ, డేవిడ్ వార్నర్ అడిలైడ్ లోనూ, పాక్ క్రికెటర్ బాబర్ ఆజం కరాచిలోనూ , సఫారీ వికెట్ కీపర్ క్వింటన్ డికాక్ సెంచూరియన్ స్టేడియంలోనూ ఈ అరుదైన ఫీట్ సాధించారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు గిల్ మరోసారి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చాడు. కెప్టెన్ రోహిత్ శర్మ ఆదిలోనే ఔటైనప్పటికి గిల్ మాత్రం కోహ్లితో కలిసి స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలో గిల్ 92 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో సాయంతో తన సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. గిల్‌కు ఇది ఏడో వన్డే సెంచరీ.తద్వారా తమ 50వ వన్డే మ్యాచ్ లో సెంచరీ బాదిన తొలి ప్లేయర్ గా ఘతన సాధించాడు. అలానే 50 ఇన్నింగ్స్ లో అత్యంత వేగంగా ఏడు వన్డే సెంచరీలు బాదిన తొలి క్రికెటర్ గానూ నిలిచాడు. వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 2,500 పరుగుల మైలు రాయిని అందుకున్న భారత క్రికెటర్‌గా గిల్ నిలిచాడు. గిల్ కేవలం 50 ఇన్నింగ్స్‌లలో ఈ రికార్డును అందుకున్నాడు. అంతకుముందు వన్డేల్లో అత్యంత వేగంగా 2500 పరుగులు సాధించిన బ్యాటర్ల జాబితాలో దక్షిణాఫ్రికా లెజండరీ ప్లేయర్ హాషీమ్ ఆమ్లా అగ్రస్థానంలో నిలిచాడు. ఇప్పుడు అతడి రికార్డునే శుభమన్ గిల్ బ్రేక్ చేశాడు. గతంలో శ్రేయాస్ అయ్యర్, ధావన్ 59 ఇన్నింగ్స్‌లలో 2500 రన్స్ పూర్తి చేస్తే%ొా% కేఎల్ రాహుల్-63 ఇన్నింగ్స్‌లలోనూ, కోహ్లీ, సిద్ధూ




64 ఇన్నింగ్స్‌లలోనూ ఈ ఘనతను అందుకున్నారు. మరోవైపు తన 50వ వన్డే మ్యాచ్‌లో సెంచరీ చేసిన తొలి భారత ఆటగాడిగా గిల్ చరిత్ర సృష్టించాడు. కాగా శుబ్‌మన్ గిల్ ఇప్పటివరకు 50 వన్డేలు ఆడి 60.83 సగటుతో 2535 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లలో 7 సెంచరీలు, ఒక డబుల్ సెంచరీ, 16 అర్ధశతకాలు ఉన్నాయి. మూడో వన్డేలో 51 బంతుల్లో అర్ధ శతకాన్ని బాదాడు గిల్. ఈ సిరీస్‌లో అతడికిది హ్యాట్రిక్ హాఫ్ సెంచరీ. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లోనూ హాఫ్ సెంచరీలు బాదిన ప్లేయర్ల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. గిల్ కన్నా ముందు దిలీప్ వెంగ్ సర్కార్ శ్రీకాంత్ , మహమ్మద్ అజారుద్దీన్ , ధోనీ, శ్రేయాస్ అయ్యర్ ,ఇషాన్ కిషన్ ఈ ఘతనకు అందుకున్నారు.

# ఇద్దరు వికెట్ కీపర్లతో ఆడలేం

- కేఎల్ రాహులే ఫస్ట్ ఛాయిస్
- టీమ్ఇండియా హెడ్ కోచ్ గంభీర్

ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ చివరి వన్డే సిరీస్‌లో అదరగొట్టింది. అహ్మదాబాద్ వేదికగా ఇంగ్లాండ్?తో జరిగిన ఆఖరి వన్డేలో 142 పరుగుల తేడాతో గెలిచి సిరీస్ 3- 0తో క్లీన్ స్వీప్ చేసింది. ఇక భారత్ ఛాంపియన్స్ ట్రోఫీపై దృష్టి పెట్టింది. టైటిల్ ఫేవరెట్?గా బరిలో దిగనుంది. ఈ క్రమంలో రెండు రోజుల్లో ఈ టోర్నీ కోసం భారత జట్టు దుబాయ్ వెళ్లనుంది. అయితే టీమ్ఇండియా తుది జట్టు ఎలా ఉండనుంది? అని అభిమానుల్లో ఆసక్తి కలిగిస్తోంది. ముఖ్యంగా వికెట్ కీపర్ కమ్ బ్యాటర్?గా యంగ్ సెన్సేషన్ రిషభ్ పంత్?కు జట్టులో చోటు ఉంటుందా? లేదా ఇంగ్లాండ్ సిరీస్?లో రాణించిన కేఎల్ రాహుల్?ను బరిలోకి దించుతుందా? అని సర్వత్రా అసక్తి నెలకొంది. దీనిపై టీమ్ఇండియా హెడ్ కోచ్ గంభీర్ క్లారిటీ ఇచ్చాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ఇండియాకు వికెట్ కీపర్‌గా కేఎల్ రాహులే ఫస్ట్ ఛాయిస్ అని గంభీర్ తెలిపాడు. 'కేఎల్ రాహుల్ ఇప్పుడు మా నంబర్ వన్ వికెట్ కీపర్. ఇప్పటికైతే ఇదే చెప్పగలను. రిషభ్ పంత్ ఏ క్షణంలోనైనా అవకాశం రావచ్చు. కేఎల్ రాహుల్ రాణిస్తున్నాడు. అయితే, ఒకే మ్యాచ్‌లో ఇద్దరు వికెట్ కీపర్ కమ్ బ్యాటర్లతో ఆడలేం. ఐదో స్థానంలోనే రాహుల్?ను ఆడిస్తారా? అంటే అదీ కూడా స్పష్టంగా చెప్పలేం. ఏ ప్లేయర్ అయినా ఐదో స్థానంలో ఆడొచ్చు. ఆటగాడికన్నా జట్టు ప్రయోజనాలే ముఖ్యం. ఆ సమయంలో రికార్డులు చూడం. ఏ ఆటగాడు బాగా రాణించగలడో మాత్రమే చూస్తాం' అని గంభీర్ చెప్పుకొచ్చాడు. అలాగే ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు నుంచి టీమ్ఇండియా ఓపెనర్ యశస్వీ జైస్వాల్‌ను తప్పించడాన్ని గంభీర్ సమర్థించుకున్నాడు. 'జైస్వాల్ బదులుగా వరుణ్ చక్రవర్తిని తీసుకున్నాం. దీనికి ఏకైక కారణం ఏమిటంటే బ్యాటర్ బదులుగా బౌలర్‌ను ఎంచుకున్నాం. జైస్వాల్?కు ఇంకా చాలా భవిష్యత్? ఉంది. జట్టుకు 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపికచేయగలం' అని గంభీర్ అభిప్రాయపడ్డాడు.




# ఆర్‌సీబీ కెప్టెన్‌గా రజత్ పటీదార్




- ప్రకటించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) తమ నూతన సారథిగా టీమిండియా యువ బ్యాటర్ రజత్ పటీదార్‌ను ఎంపిక చేసింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీని రజత్ పటీదార్ నడిపిస్తాడని బుధవారం సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి తిరిగి ఆర్‌సీబీ సారథ్య బాధ్యతలు చేపడుతాడని ప్రచారం జరిగినా.. మళ్లీ సారథిగా కొనసాగేందుకు అతను సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. దాంతోనే రజత్ పటీదార్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. విరాట్ కోహ్లి అనంతరం ఫాఫ్ డుప్లెసిస్ ఆర్‌సీబీ సారథ్య బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. గత మూడు సీజన్లలో అతనే జట్టును నడిపించాడు. అయితే ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆర్‌సీబీ.. ఫాఫ్ డుప్లెసిస్‌ను రిటైన్ చేసుకోలేదు. వేలంలోనూ తిరిగి కొనుగోలు చేసే ప్రయత్నం చేయలేదు. దాంతో కొత్త సారథిని ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఆర్‌సీబీకి ఏర్పడింది. జట్టులో కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్ వంటి సీనియర్ ఆటగాళ్లున్నా.. ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ రజత్ పాటిదార్‌కే సారథ్య బాధ్యతలు అప్పగించింది. ఐపీఎల్ 2021 సీజన్‌లో ఆర్‌సీబీలోకి వచ్చిన రజత్ పాటిదార్ ఇప్పటి వరకు 27 మ్యాచ్‌లు ఆడి 34.74 సగటుతో 799 పరుగులు చేశాడు. గత సీజన్‌లో 15 మ్యాచ్‌ల్లో ఐదు హాఫ్ సెంచరీలతో 395 పరుగులు చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో మధ్యప్రదేశ్‌కు సారథిగా వ్యవహరిస్తున్న రజత్ పటీదార్.. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 10 మ్యాచ్‌ల్లో 428 పరుగులు చేశాడు. రజత్ పటీదార్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేయడాన్ని విరాట్ కోహ్లి సమర్థించాడు. గత కొన్నేళ్లుగా రజత్ పటీదార్ ఆటగాడిగా ఎంతో మెరుగయ్యాడని చెప్పాడు. దేశవాళీ క్రికెట్‌లో మధ్యప్రదేశ్ జట్టును రజత్ పటీదార్ అద్భుతంగా నడిపించాడని, ఆర్‌సీబీని నడిపించే నైపుణ్యం అతనికి ఉందని కోహ్లి అభిప్రాయపడ్డాడు. 'గత రెండు-మూడేళ్లుగా రజత్ పటీదార్ ఆటగాడిగా ఎంతో మెరుగయ్యాడు. భారత్ తరఫున ఆడే అవకాశం కూడా అతనికి వచ్చింది. అన్ని లెవెల్స్‌లో అతని ఆట కూడా ఎంతో మెరుగైంది.

# ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌కు రంగం సిద్ధం..

- నేటి నుంచి మొదలుకానున్న లీగ్

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మూడవ సీజన్ ప్రారంభం కానుంది. ఈసారి టోర్నమెంట్ ఫిబ్రవరి 14 నుంచి జరగనుంది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కూడా టోర్నమెంట్‌లో సందడి చేయడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటివరకు టోర్నమెంట్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ మంచి ప్రదర్శన ఇచ్చినప్పటికీ, టైటిల్ గెలవలేకపోయింది. ఈసారి మెగ్ లానింగ్ కెప్టెన్సీలో తొలిసారిగా మహిళల ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను గెలుచుకోవడమే జట్టు ప్రయత్నం. ఇందుకోసం జట్టులో చాలా మంది అద్భుతమైన ఆటగాళ్ళు ఉన్నారు. ఆ జట్టు ఫిబ్రవరి 15న ముంబై ఇండియన్స్‌తో తొలి మ్యాచ్ ఆడాల్సి ఉంది. కాగా, డబ్ల్యూపీఎల్ తొలి మ్యాచ్‌లో జట్టు టాప్ ఆర్డర్‌లో ఇద్దరు అద్భుతమైన పవర్ హిట్టర్లు ఉన్నారు. కెప్టెన్ మెగ్ లానింగ్ తో కలిసి షెఫాలీ వర్మ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తుంది. షఫాలీ ఒంటి చేత్తో మ్యాచ్ గెలిపించగల సామర్థ్యం ఉన్న క్రీడాకారిణి. దీనితో పాటు, మెగ్ లానింగ్ ప్రత్యేకత ఏమిటంటే, ఆమె ఇన్నింగ్స్‌ను నిర్మించడమే కాకుండా, బలమైన షాట్లు కూడా ఆడగలదు. జట్టుకు మూడవ స్థానంలో జెమీమా రోడ్రిగ్స్ రూపంలో గొప్ప ఎంపిక కూడా ఉంది. ఇక మిడిల్ ఆర్డర్ గురించి మాట్లాడితే, దక్షిణాఫ్రికాకు చెందిన మారిజాన్ కాప్ పవర్ కనిపించనుంది. ఆమెకు చాలా మంచి అనుభవం ఉంది. కాగా, తానియా భాటియా వికెట్ కీపర్‌గా కనిపించనుంది. అన్నాబెల్ సదర్లాండ్ లోయర్ ఆర్డర్‌లో ఆడుతుంది. ఆమె బౌలింగ్, బ్యాటింగ్ రెండూ చేయగలదు. ఆమెకు లాంగ్ షాట్లు కొట్టే సామర్థ్యం ఉంది. అదే సమయంలో, భారత ఆల్ రౌండర్ శిఖా పాండే కూడా ప్లేయింగ్ ఎలెవన్‌లో భాగం కావచ్చు.

# ధోనీ రికార్డ్ బద్దలు కొట్టిన రోహిత్ శర్మ!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. వన్డే క్రికెట్‌లో అత్యధిక సిరీస్‌లను క్లీన్ స్వీప్ చేసిన తొలి భారత సారథిగా రోహిత్ శర్మ చరిత్రకెక్కాడు. ఈ క్రమంలో టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ రికార్డ్‌ను అధిగమించాడు. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా బుధవారం అహ్మదాబాద్ వేదికగా జరిగిన మూడో వన్డేలో టీమిండియా 142 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. రోహిత్ శర్మ సారథ్యంలో టీమిండియా ఇప్పటి వరకు నాలుగు ద్వైపాక్షిక సిరీస్‌లను క్లీన్ స్వీప్ చేసింది. వెస్టిండీస్, శ్రీలంక, న్యూజిలాండ్‌తో పాటు ఇంగ్లండ్‌పై సిరీస్‌లను రోహిత్ సేన క్లీన్ స్వీప్ చేసింది. గతంలో విరాట్ కోహ్లి, ఎంఎస్ ధోనీల నాయకత్వంలో టీమిండియా మూడేసి సార్లు ప్రత్యర్థులను క్లీన్ స్వీప్ చేసింది. అంతేకాకుండా 4 వేర్వేరు దేశాలపై క్లీన్ స్వీప్ చేసిన తొలి కెప్టెన్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. వన్డే క్రికెట్‌లో 14 ఏళ్లలో అత్యధిక క్లీన్ స్వీప్‌లను సాధించిన జట్టుగా నిలిచింది. టీమిండియా గత 14 ఏళ్లలో 12 సార్లు వన్డే సిరీస్‌లను క్లీన్ స్వీప్ చేసింది. భారత్ తర్వాత న్యూజిలాండ్ 10 క్లీన్ స్వీప్‌లతో రెండో స్థానంలో ఉంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 356 పరుగులకు ఆలౌటైంది. శుభ్‌మన్ గిల్ (102 బంతుల్లో 14 ఫోర్లు, 3 సిక్స్‌లతో 112) శతకంతో చెలరేగగా.. విరాట్ కోహ్లి(55 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 52), శ్రేయస్ అయ్యర్(64 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 78) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్ (4/64) నాలుగు వికెట్లు తీసాడు. రెండో వన్డేలో విధ్వంసకర శతకంతో చెలరేగిన రోహిత్ శర్మ(1).. ఈ మ్యాచ్‌లో మాత్రం రెండో బంతికే ఔటయ్యాడు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన ఇంగ్లండ్ 34.2 ఓవర్లలో 214 పరుగులకు కుప్పకూలి ఓటమి పాలైంది. టామ్ బాంటన్(41 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38), గస్ అట్కిన్సన్(19 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 38) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీసారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# అనారోగ్యం వల్ల ఒక్కోసారి వైవాహిక జీవితంలో భారీ మూల్యం

• విడాకులపై సమంత కామెంట్



అక్కినేని నాగచైతన్య, సమంత 2017లో ప్రేమించి పెళ్ళి చేసుకున్న ఈ జంట... 2021లో విడాకులు తీసుకుంది. అయితే... విడాకులకు కారణాలు వీరిద్దరూ వేర్వేరుగా చెప్పడమే కొన్ని సార్లు చర్చనీయాంశం అవుతోంది. ఆ మధ్య ఓ పాడ్ కాస్ట్ లో నాగచైతన్య 'తాను సమంత పరస్పర అంగీకారంతోనే విడాకులు తీసుకున్నామ'ని చెప్పాడు. మాకున్న వ్యక్తిగత కారణాలతో ఎవరి మార్గంలో వారు ప్రయాణం చేయాలని అనుకున్నాం. అందుకే విడాకులు తీసుకున్నాం' అని స్పష్టం చేశాడు. తాజాగా సమంత మాత్రం విడాకులు విషయంలో వేరే వర్షన్ ను చెప్పింది. ప్రతి మనిషి మానసికంగానే కాకుండా శారీరకంగానూ ఎంతో ఆరోగ్యంగా ఉండాలి. అలా లేని పక్షంలో దాని ప్రభావం వైవాహిక జీవితం మీద పడుతుందని తెలిపింది. జీవిత భాగస్వామి ఎంత విశాల హృదయుడైనా... ఎంత మనసున్నవాడైనా... ఒక్కోసారి పార్టనర్ అనారోగ్యం కారణంగా వారి మధ్య గ్యాప్ ఏర్పడుతుందని ఇన్ డైరెక్ట్ గా చెప్పింది. లైఫ్ పార్టనర్ పట్ల మనకు ఉన్న ప్రేమను వ్యక్తం చేయడంలో ఒక్కోసారి అనారోగ్యం అడ్డుపడుతూ ఉంటుందని, దాంతో భారీ మూల్యం చెల్లించాల్సి రావొచ్చని నర్మగర్భంగా సెలవిచ్చింది. మొత్తం మీద తన అనారోగ్యమే విడాకులకు పరోక్షకారణమని చెప్పకనే సమంత చెప్పేసింది. ఇదిలా ఉంటే ఇటీవల శోభితా ధూళిపాలను వివాహం చేసుకున్న నాగచైతన్య 'తండేల్' విజయంతో ముందుకు సాగిపోతున్నాడు. అలానే... సమంత విడాకుల అనంతరం వెబ్ సీరిస్ మీద దృష్టి పెట్టి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుని నటిగా కొనసాగుతోంది. ప్రస్తుతం నిర్మాతగానూ తన సత్తాను చాటాలని తహతహలాడుతోంది.

# ఆయన నాకు దైవంతో సమానం

మెగాస్టార్ చిరంజీవి తనకు, తన కుటుంబానికి దైవంతో సమానం అని చెబుతోంది హీరోయిన్ ఊర్వశీ రౌతెల ఆయన మాకు ఏమీ కారు.. సినిమాలో నటించిన చిన్న పరిచయం అంతే. కానీ కష్టంలో ఎంతో అండగా నిలిచారు. అందుకే ఆయన్ను దైవంలా భావిస్తున్నామని, తమ బలానికి ఆయనొక లైట్‌హౌస్ లాంటివారని అంటోంది ఊర్వశీ. ఇంతకీ ఏం జరిగిందంటే. ఇటీవల ఊర్వశీ తల్లి మీను రౌతెల ఆస్పత్రి పాలైంది. ఆమె ఎడమ కాలిలో ఎముకలో ఇంట్రా ఆర్టిక్యూలర్ ఫ్రాక్చర్ అయింది. అదెంతో ప్రమాదకరమని వైద్యులు చెప్పగా ఊర్వశీ చిరంజీవిని సహాయం కోరింది. అందుకు స్పందించిన చిరంజీవి కోల్‌కత్తా అపోలో ఆస్పత్రి బృందంతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చేశారు. డాక్టర్లు సర్జరీ చేయడంతో ఆమె ఆ సమస్య నుంచి గట్టెక్కింది. ఈ విషయమై తమ కుటుంబం చిరంజీవికి జీవిత కాలం రుణపడి ఉంటామని చెబుతోంది. "చిరంజీవిగారి సేవా కార్యక్రమాల గురించి ఎంతో విన్నాను. 'వాల్తేరు వీరయ్య' సాంగ్ షూటింగ్‌లో నేను ఆయన్ను ఎంతో గమనించాను. ఆపద అన్నవారికి నేను చూస్తుండగానే ఎంతో సాయం అందించారు. ఆ సాయం నా వరకూ కూడా వచ్చింది. అమ్మ ఎడమ కాలి ఎముకకు పెద్ద సమస్యే వచ్చింది. ట్రీట్‌మెంట్ విషయంలో ఎక్కడా సరైన సమాధానం దొరకలేదు. అప్పుడు చిరంజీవిగారి సాయం కోరాను. ఎంతో మొహమాటంగా అడిగాను.



# ఆ రెండు సినిమాల్లో నటించడం నా అదృష్టం : నిధిఅగర్వాల్



నిధీ అగర్వాల్ మంచి ఫామ్‌లో ఉన్నారు. సక్సెస్‌లు లేకపోయినా అవకాశాలు మాత్రం బాగానే వరిస్తున్నాయి. ఇప్పటికే ఆమె రెండు భారీ చిత్రాల్లో అగ్ర హీరోల సరసన నటిస్తోంది. ప్రస్తుతం 'హరిహర వీరమల్లు', 'ది రాజాసాబ్'తో ఈ ఏడాది ప్రేక్షకులకు వినోదాన్ని అందించనుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె తన అప్‌కమింగ్ సినిమాల గురించి మాట్లాడారు. 2022లో గ్యాప్ తీసుకోవడానికి గల కారణాన్ని వివరించారు. 'హరిహర వీరమల్లు' లో నా పాత్ర ఇప్పటివరకు నేను చేసిన వాటిల్లో అత్యుత్తమమైనది. ఆ పాత్ర కోసం గుర్రపు స్వారీ, క్లాసికల్ డ్యాన్స్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నా. కథక్ నేర్చుకున్నాను. నా కల నిజమైంది. అదృష్టవంతురాలిని అని అనిపించింది. అలాగే హర్రర్ సినిమాలంటే గతంలో భయం ఉండేది. అందుకే 'ది రాజా సాబ్' చేయాలనుకున్నాను. సెట్‌లో స్క్రిప్ట్ చదువుతున్నప్పుడు కూడా అందరం నవ్వుతూనే ఉన్నాం" అని అన్నారు. సెట్‌లో విషయానికొస్తే.. పవన్ కల్యాణ్, ప్రభాస్ నన్ను ఎంతగానో ప్రోత్సహించారు. పవన్ సెట్స్‌లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారు. యాక్షన్ చెప్పగానే పూర్తిగా పాత్రలోకి వెళ్లిపోతారు. చుట్టూ ఏం జరుగుతున్నా పట్టించుకోరు. ఆ సన్నివేశంపై మాత్రమే దృష్టిపెడతారు. ఈ లక్షణాన్ని నేను కూడా అలవాటు చేసుకోవాలి. ప్రభాస్ ఫన్నీ పర్సన్. ఈ రెండు సినిమాలు ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు వస్తాయా అని ఆతురతగా ఎదురుచూస్తున్నా" అని అన్నారు.



# ప్రభాస్‌తో కలిసి నా 544వ ప్రాజెక్ట్ చేయడం ఆనందంగా ఉంది

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ భాగమయ్యారు. ఆయన నటిస్తున్న 544వ చిత్రమిది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందంతోపాటు అనుపమ్‌ఖేర్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. "ఇండియన్ చిత్ర పరిశ్రమకు బాహుబలిగా పేరుపొందిన ప్రభాస్ కలిసి నా 544వ ప్రాజెక్ట్ చేయడం ఎంతో సంతోషంగా ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై టాలెంటెడ్ హను రాఘవపూడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అద్భుతమైన కథ.. జీవితంలో ఇంతకంటే ఇంకేం కావాలి ఫ్రెండ్స్ జయహో" అని ట్వీట్ చేశారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతుంది. దీనికి 'ఫౌజీ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. "మీరు ఇంతవరకూ చూడని కథను చూపిస్తున్నాం. ప్రభాస్ ఉన్నారు కాబట్టి ఎన్ని అంచనాలను అయినా అది అందుకుంటుంది. ఇప్పటివరకు ఎప్పుడూ చూడని ప్రపంచంలోకి తీసుకువెళ్తుంది. 'సీతారామం' తర్వాత దీనిని రాయడానికే సుమారు ఏడాదికి పైగా సమయం పట్టింది. ప్రేక్షకులు తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారు" అని దర్శకుడు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఇందులో ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వీ నటిస్తున్నారు.



# అతడు నన్ను ఎంతో వేధించాడు : ఐశ్వర్య రాజేష్



దక్షిణాది చిత్రపరిశ్రమలో కథానాయికగా మంచి గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ ఐశ్వర్య రాజేష్. అచ్చ తెలుగు అమ్మాయి అయినప్పటికీ కోలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ డమ్ సంపాదించుకున్న ముద్దుగుమ్మ. ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో తెలుగులో భారీ విజయాన్ని అందుకుంది. డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో విక్టరీ వెంకటేశ్ హీరోగా నటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఐశ్వర్య తన సినీ కెరీర్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. తన తల్లి నుంచి తాను ఎంతో స్ఫూర్తి పొందానని తెలిపింది. చిన్నతనంలోనే తన తండ్రి చనిపోయారని.. దీంతో అమ్మ ఒక్కరే ఎంతో కష్టపడి తమను పెంచిందని.. ఈ ప్రయాణంలో ఆమె మానసికంగా ఎన్నో ఇబ్బందులు పడిందని తెలిపింది. చిన్న వయసులోనే పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేశానని.. ఆ తర్వాత సినీరంగంలోకి అడుగుపెట్టినట్లు చెప్పుకొచ్చింది. రిలేషన్ షిప్ గురించి మాట్లాడుతూ.. లవ్ కంటే కూడా బ్రేకప్ అయినప్పుడు వచ్చే బాధ అంటే భయం. ప్రేమించే సమయం కంటే అది మిగిల్చిన బాధ నుంచి బయటకు రావడానికే ఎక్కువ సమయం తీసుకుంటాను. గతంలోనూ నేను రిలేషన్ లో ఉన్నానని తెలిపింది. సినిమాల్లోకి వచ్చిన కొత్తలో ఓ వ్యక్తిని ప్రేమించానని.. అతడు తనను ఎంతో వేధించాడని.. అంతకంటే ముందు కూడా అలాంటి ప్రేమనే చూశానని.. రిలేషన్ షిప్ లో ఎందుకు ఇలా జరుగుతుందని భయపడ్డానని.. ప్రస్తుతానికి ఎంతో సంతోషంగా ఉన్నట్లు చెప్పుకొచ్చింది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656